ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 03, జనవరి 2023 | 16 పేజీలు






# భూలోక వైకుంఠం

వేలాది మంది కన్నులారా వీక్షించి తరించిన భక్తజనం

రామనామస్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం

శ్రీనమ్మాళ్వారుల పరమపదోత్సవాలు (రాపత్తు ఉత్సవాలు) ప్రారంభం

## ఉత్తరద్వారంలో దర్శనమిచ్చిన భద్రాచల రామయ్య

భద్రాచలం, ప్రభాతవార్త : పరమపవిత్రం... వైకుంఠ ఏకాదశి పర్వదినం... వైకుంఠ ద్వార దర్శనం.. సర్వదా శుభదాయం. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి అంటారు. నెలకు రెండు చొప్పున 24 ఏకాదశులు ఉన్నా ... అత్యంత ముఖ్యమైనది వైకుంఠ ఏకాదశే. ఇట్టి ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమానమంటారు. అందుకే ఈ పర్వదినాన్ని ముక్కోటి ఏకాదశి అని కూడా పిలుస్తారు. ఈ రోజు మహావిష్ణువు గరుఢ వాహనం అధిరోహించి మూడుకోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి, భక్తులకు వైకుంఠ దర్శనమిస్తాడని భక్తుల నమ్మకం. ఇటువంటి పరమ పవిత్రమైన వైకుంఠ ద్వార దర్శనానికి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో సాక్షాత్తు శ్రీమహావిష్ణువు రూపమైన శ్రీరామచంద్రుడు ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు.





2 లో..



అధికారుల నుంచి వివరాలు సేకరిస్తున్న అదనపు కలెక్టర్ స్నేహలత

# కబ్జాలపై కదిలిన యంత్రాంగం

పాత వెంచర్ల ఫైళ్ళు తెరవండి

ఇన్ని అక్రమాలకు కారకులెవరు?

ప్రతి వెంచర్‌నూ పరిశీలించాల్సిందే

రూరల్ అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశాలు

కలెక్టర్ ఆదేశాల మేరకు రూరల్‌లో పర్యటన

మండల అధికారులతో అత్యవసర భేటీ

విచారణలో వెలుగుచూసిన అక్రమాలు

అక్షర సత్యాలైన వార్త కథనాలు

ప్రభాతవార్త ప్రతినిధి ఖమ్మం :

చెరువులు కాలువలను చెరబట్టిన ఛీమంతుల జాబితా సిద్ధమవుతోంది. ఖమ్మం రూరల్‌లో ప్రతి వెంచర్‌నూ పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాతవెంచర్ల ఫైళ్లను సిద్ధం చేయాలని మండలాధికారులను ఆదేశించింది. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ స్నేహలత సోమవారం స్థానిక అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రూరల్‌లో జరుగుతున్న భూకబ్జాలపై వార్త దినపత్రికలో వస్తున్న వరుస కథనాలపై ఇప్పటికే విజిలెన్స్ విచారణ పూర్తి కాగా తాజాగా జిల్లా కలెక్టర్ కూడా ఈ కబ్జాలపై దృష్టి సారించారు. 2010 నుంచి నేటి వరకూ ఖమ్మం రూరల్‌లో ఏర్పాటైన వెంచర్లపై జిల్లా కలెక్టర్ సమగ్ర నివేదిక కోరడంతో అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలత సోమవారం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకొని పాతఫైళ్లను పరిశీలించారు. లే ఔట్ ఇచ్చిందెవరు ? కన్వర్షన్ చేసిందెవరు ? గ్రీన్ బెల్ట్ స్థలాల సేకరణ జరిగిందా ? అన్న అంశాలపై స్థానిక అధికారులపై ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. ఇదంతా గత అధికారుల తప్పిదంగా చెప్పే ప్రయత్నం చేయబోయిన ప్రస్తుత అధికారులపై ఆమె ఒకింత ఆగ్రహానికి కూడా గురైనట్లు తెలుస్తోంది. గతంలో ఏమి జరిగిందో వదిలేయండి పాత వెంచర్లను పరిశీలించి సమగ్ర వివరాలను అందించండి అంటూ అధికారులను

2లో...




కబ్జాలపై వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనాలు

# వెంచర్లకు మంచినీళ్ళెక్కడ

"వాల్టా" చట్టానికి తూట్లు పొడుస్తున్నారా

ప్రతీ ప్లాటుకీ బోర్లు వేయడం సాధ్యమేనా

ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం లేకుండా అనుమతులెలా

కలెక్టర్ స్థాయి అధికారులు దృష్టిసారించాలి

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్న రియ లెస్టేట్ వ్యాపారంలో..,జాతీయ చట్టాలకు నిలువునా పాతరేస్తున్నారు. ఫలానా



2లో...

వెంచర్ అని కాదు..,చాలామంది రియల్టర్లు ఈ ప్రధాన అంశాలను విస్మరిస్తు న్నారు. 33 అడుగుల అంతర్గత రహదారులు, డ్రెయన్స్, విద్యుత్ సదుపా యాలు సమకూరిస్తే చాలు ఇంకేముంది..,

సకల అనుమతులున్నట్లే అనే భావనలో కథ నడుస్తోంది. కానీ ఈ తరహా వెంచర్ల విష యానికి వస్తే, ఇందులో ఇళ్ళు కట్టుకోవాల నుకునే ప్రజలకు "ఓవర్‌హెడ్ ట్యాంకుల

# భూలోక వైకుంఠం

(మొదటి పేజీ తరువాయి..)

దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా వైకుంఠ ఏకాదశి సోమవారం వేకువజామున భద్రాద్రి రాముడు ఉత్తరద్వారంలో దర్శనమిచ్చారు. ఈ ఘట్టానికి మిథిలా స్టేడియం ఎదురుగా ఉన్న ఉత్తరద్వారం వేదికైంది. గరుఢ వాహనంపై శ్రీరామచంద్రుడు, గజ వాహనంపై సీతామహాలక్ష్మి అమ్మవారు, హనుమత్‌వాహనంపై లక్ష్మణ స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మహోత్సవం భూలోకంలో వైకుంఠాన్ని తలపించింది. భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో మంగళవాయిద్యాలు, వేదఘోష నడుమ తెరుచుకున్న వైకుంఠ ద్వారం భక్తులందరిని కనువిందు చేశాయి. స్వామి వారిని ఉదయం 05.01 గంటల నుండి 05.20 గంటల వరకు ఆరాధన శ్రీరామ షడక్షరి మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామాచర్చన నిర్వహించి, 05.30 గంటల నుండి 05.40 గంటల వరకు స్థానాచార్యులే ద్వార దర్శన ప్రాశస్త్యాన్ని వివరించారు. తరువాత 108 వత్తులతో హారతినిస్తూ శరణాగతి గద్య విన్నపం చేసిన అనంతరం 6 గంటలకు అదిగో కోదండపాణి కీర్తనతో వైకుంఠ ద్వారం నుండి శ్రీస్వామివారి ఉత్తపన జరిపి ఆ తరువాత భక్తులకు స్వామి వారి మూలవరుల దర్శనం కల్పించారు. స్వామి వారిని సుమారు 20వేల మంది దర్శించుకోగా అధ్యయనోత్సవాల సందర్భంగా రామాలయ కౌంటర్‌ల ద్వారాను అన్నదానం, ప్రచార సాధనాలు కేశఖండన, తలంబ్రాలు మొదలగు వాటి ద్వారా రూ.7,54,397 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం అధికారులు తెలియజేశారు. ఈ ఉత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్, ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు,దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.శివాజీ, ఆర్డీవో రత్నకళ్యాణి,తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్, దగ్గరుండి భక్తులకు ఆధ్యాత్మిక చెంతనలో దర్శనం చేసుకొనుటకు అవసరమైన వాతావరణం కల్పించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని భక్తులతో పాటు భద్రాద్రికొత్తగూడెం జిల్లా జడ్పీచైర్‌పర్సన్ కోరం కనకయ్య, భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య, ఎమ్మెల్సీ తాత మధు, ఇల్లందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ, ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య దంపతులు ఉత్తరద్వార ఘటాన్ని తిలకించారు.

### -శ్రీనమ్మాళ్వారుల పరమపదోత్సవాలు (రాపత్తు ఉత్సవాలు) ప్రారంభం

శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి 8 గంటల నుండి శ్రీనమ్మాళ్వారుల పరమపదోత్సవాలు (రాపత్తు ఉత్సవాలు) ప్రారంభమయ్యాయి. శ్రీసీతారామచంద్రస్వామి వారు రాపతోత్సవాలలో భాగంగా భక్తుల కోలాటాలు, వేదపండితుల మంత్రోచ్చరణలు, భక్తుల జయ జయ ధ్వానాల నడుమ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో వేంచేసి వివిధ మండపాల వద్దకు స్వయంగా పయనమై ప్రత్యేక సేవలు పొందుతారు. కాగా ఈ ఉత్సవాలు సోమవారం శ్రీరామరక్ష మండపలు (ఏఎస్పీ బంగళా), 3వ తేదీ మంగళవారం ద్వాదశిన హరిదాస మండపం (అంబాసత్రం), 4వ తేదీ బుధవారం త్రయోదశి నాడు శ్రీగోకుల మండపము (శ్రీకృష్ణాలయము), 5వ తేదీ గురువారం చతుర్ధశి నాడు శ్రీరామదాస మండపము (రెవెన్యూ కార్యాలయం), 6వ తేదీ శుక్రవారం పూర్ణిమ నాడు గోవింద మండపం (తాతగుడి), 07వ తేదీ శనివారం పాడ్యమి నాడు శనివారం పునర్వసు మండపము, 08వ తేదీ ఆదివారం విధియ + పూర్తి పుణ్యమి ఆదివారం పట్టాభిషేకం శ్రీరామదూత మండపం (శ్రీ అభయాంజనేయస్వామి వారి ఆలయం) నందు నిర్వహించన్నుట్లు వైదిక కమిటీ తెలియజేసింది. అదేవిధంగా 9వ తేదీ సోమవారం విదియ శ్రీస్వామి వారి అవతారములలో చివరి అవతారమైన కల్కి అవతారంలో దర్శనమివ్వనున్నారు. 10వ తేదీ మంగళవారం దమ్మక్క మండపం (పురుషోత్తపట్నం), 11వ తేదీ బుధవారం చవితి నాడు సాయంత్రం రాపత్తు పూర్ణ సేవ చిత్రకూట మడలం ఉభయ వేదాన్తాచార్య పాఠం శ్రీజీయర్‌మఠం వారి ఉత్సవము, ర్తారి శ్రీనమ్మాళ్వారుల పరమపదోత్సవము రాపత్తు శాత్తుమొఱై అధ్యయనోత్సవాలు సమాప్తి అవుతాయని తెలియజేశారు. 12వ తేదీ గురువారం పంచమి శ్రీనృసింహాదాసమండపం (పంచాయతీ











కార్యాలయం)లో రాత్రి ఇరామానుశనూత్తందాది సేవ ఇయల్‌శాత్తు ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

### -వైభవోపేతంగా ఏఎస్పీ కార్యాలయంలో రాపత్తు ఉత్సవం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి రాపత్తు ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు సోమవారం శ్రీరామరక్షా మండపము (ఏఎస్పీ కార్యాలయం)లో నిర్వహించారు. ఏఎస్పీ రోహిత్, పట్టణ సీ.ఐ పింగళి నాగరాజురెడ్డి పాటు పోలీసు అధికారులు భక్తుల కోలాటాలు, వేదపండితుల మంత్రోచ్చరణలు, భక్తుల జయ జయ ధ్వానాల నడుమ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో శ్రీసీతారామలక్ష్మణులను తీసుకుని వచ్చారు. శ్రీస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాపత్తు ఉత్సవాన్ని వీక్షించడానికి వచ్చిన భక్తులందరికి ప్రసాద నివేదన చేశారు. కాగా మంగళవారం హరిదాస మండపం (అంబాసత్రం) వద్ద రాపత్తు ఉత్సవం నిర్వహించనున్నారు.





# కబ్జాలపై కదిలిన యంత్రాంగం

(మొదటి పేజీ తరువాయి..)

ఆదేశించారు. పూర్తి నివేదిక జిల్లా కలెక్టర్‌కు అందజేయాల్సి ఉన్నందున జాప్యం లేకుండా విచారణ చేపట్టాలని సూచించినట్లు తెలుస్తోంది. అదలా ఉండగా ఖమ్మం రూరల్‌లో జరిగిన భూ అక్రమాలపై కాస్త ఆలస్యంగానైనా సర్కార్ కళ్లు తెరవడం శుభపరిణామమే అయినా అక్రమాలకు సహకరిస్తున్న వారిలో కొందరు ప్రస్తుత అధికారులు కూడా ఉండటంతో విచారణపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక ప్రముఖన రియల్టర్‌కు మేలు చేసే క్రమంలో గత, ప్రస్తుత అధికారులు కొందరు పూర్తిగా నిబంధనలు తుంగలో తొక్కిన విషయం విధితమే. కాగా ఒక ప్రముఖ ఆంధ్రా రియల్టర్ కబ్జాల పుణ్యమా అని నేడో రేపో ఉన్నత స్థాయి విచారణ కూడా జరిగే సూచనలు కనిపిస్తుండటంతో ఇప్పుడిప్పుడే రియల్ రంగంలో నిలదొక్కుకుంటున్న స్థానిక రియల్టర్‌లు సైతం ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి దాపురించింది.

# వెంచర్లకు మంచినీళ్ళెక్కడ

(మొదటి పేజీ తరువాయి..)

నిర్మాణం లేకుండా"మంచినీళ్ళెలా ? అనే ప్రశ్నకు..,ఆ డెవలపర్స్‌తో పాటు ముందుగా, "టిఎల్‌పి" జారీచేసే సర్కార్ యంత్రాంగం కూడా సమాధానం చెప్పితీరాలి. ఎందుకంటే, హైలెవెల్ మంచినీళ్ళ ట్యాంకుల ఏర్పాటు జరగనప్పుడు, ప్రతీ భవన నిర్మాణ యజమానీ..,తమ ప్లాట్లలో బోరుబావి తవ్వుకోక మరో గత్యంతరం లేదు. అసలామాటకొస్తే ఇంటి శకుస్థాపన దశనుంచే నీరు లేకుండా అడుగుముందుకు పడదనే విషయం మనందరికీ తెలిసిందే. అందువల్ల రియలెస్టేట్ వ్యాపారులు ఖచ్చితంగా ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించి తమ వినియోగదారులకు అందించాలి. ఇదే విషయాన్ని ప్రభాతవార్త కొందరు సంబంధిత అధికారులు, డెవలపర్స్ వద్ద ప్రస్తావిస్తే..,వారిస్తున్న సమాదానం ఏమంటే, "ఎలాగూ గ్రామ పంచాయతీల పంపులున్నాయి కదండీ", అంటూ తేలిగ్గా కొట్టిపారేస్తున్నారు. ఇది అసాధ్యం. ఆ పంచాయతీవాళ్ళిచ్చే పంపునీళ్ళమీద ఆధారపడి ఎవ్వరూ ఇళ్ళ నిర్మాణం చేయడంలేదు. కనిష్ఠంగా ఓ 200 చదరపు గజాల స్థలాన్ని రూ.20లక్షలకు పైగా వెచ్చించి కొనుగోలు చేసి, అందులో మరో రూ.40లక్షలతో ఇంటిని నిర్మించుకోగల స్థోమత ఉన్నవారెవరూ పంచాయతీ పంపుని నమ్ముకోరనే విషయాన్ని మళ్ళీ చెప్పక్కర్లేదు. కాబట్టి ఓవర్‌హెడ్‌ట్యాంకు అనివార్యం. కానీ కొత్తగా వెలుస్తున్న వెంచర్లలో ఆ సౌకర్యాలే లేవు. సో..,భవన నిర్మాణ దారులు "వాల్టా" చట్టాన్ని ఉల్లంఘించడం మినహా మరోదారి లేదు.

### "వాల్టా" చట్టాన్ని పాతిపెడుతున్నారా ??

జాతీయ "వాల్టా" చట్టం-2002 లోని సెక్షన్-13 ( ఛాప్టర్ 3 లో మొత్తం 8 అంశాలు) చెబుతున్నదేమిటి ? ఎవరైనా కొత్తగా బోరుబావి నిర్మాణం చేసుకోవాలంటే ( అది వ్యవసాయమైనా వ్యవసాయేతరమైనా) విధిగా సంబంధిత తహశీల్దార్ అలానే భూగర్భజలవనరుల నిపుణుల నివేదికలు, అనుమతుల ఆధారంగానే బోర్లు వేయాలి. సరే ఈ సంగతెలా ఉన్నా..,రియలెస్టేట్ వెంచర్లలో నిర్మించే ఇళ్ళ విషయంలో బోరుబావుల తవ్వకాలు సాధ్యంకాదు. ఎందుకంటే ఈ వాల్టా చట్టం ప్రకారం ప్రతీ బోరుబావికీ మధ్యన గరిష్ఠంగా 100 మీటర్ల దూరం ఖచ్చితంగా ఉండాలి. కానీ రియలెస్టేట్ వెచర్లలో ప్రతీ ప్లాటుకీ మధ్యన 40నుంచి50 అడుగుల దూరం మాత్రమే ఉంటుంది. ఈ దూరంలోనే నిర్మాణ ం చేసుకోవాలి. మరో దారిఉండదు. అలాంటప్పుడు ఆ వెంచర్‌లో గరిష్ఠంగా ఓ 50 ప్లాట్లు ఉంటే అన్నీ బోరుబావుల నిర్మాణమే. ఇక్కడ 100 మీటర్ల దూరపు నిబంధన ఎట్టిపరిస్థితుల్లోనూ కుదరదు. అందువల్ల ఓవర్‌హెడ్ ట్యాంకులు ఉండాల్సిందే. ఇవేమీ పట్టించుకోకుండా, టిఎల్‌పి అనుమతులు ఎలా అనుమతిస్తున్నారో అధికారుల శెలవివ్వాలి. ఇదే అంశంపై మరిన్ని ఆసక్తికర అంశాలను వెల్లడించడం జరుగుతుంది.

# రైలు పట్టాలపై అనుమానాస్పదంగా బీహార్ యువకుడు మృతి





*చం(ద్రుగొండ, జనవరి 2 - (ప్రభాతవార్త:*

మండలంలోని తుంగారం పంచాయతీ జర్పులతండా గ్రామం పక్కన ఉన్న రైలు పట్టాలపై బీహారా రాష్ట్రానికి చెందిన రవికిషన్ షైనీ (18) అనే యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. తుంగారం పంచాయతీకి చెందిన లాలు, రాంబాబు అనే ఇద్దరు చుట్టుపక్కల గ్రామాల్లో జామాయిల్ కర్ర కొనుగోలు చేస్తూ ఇరువురు జామాయిల్ కర్ర వ్యాపారం చేస్తున్న క్రమంలో లేబర్ కోసం ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా బీహార్ రాష్ట్రం మేతిహరి జిల్లా మట్టయ్య గ్రామానికి చెందిన సుమారు 40 మంది కూలీలను గత రెండు నెలల క్రితం మండలానికి తీసుకొచ్చి కర్ర నరికిస్తున్నారు. రోజు మాదిరిగానే వారి పనులు ముగించుకొని శనివారం రాత్రి తమ నివాస గృహాలుగా ఏర్పాటు చేసుకున్న డేరాలు వద్దకు చేరుకున్నారు. ఆదివారం జనవరి ఒకటో తేదీ కావడంతో బీహార్ రాష్ట్రం నుంచి వచ్చిన కూలీలందరూ పండుగ జరుపుకున్నారు. అందరితో పాటు మృతుడు మద్యం సేవించి తమ తోటి వారితో ఘర్షణ పడినట్లు సేమాచారం. మద్యం సేవించిన రవికిషన్ షైనీ తెల్లవారి సరికల్లా పక్కనే ఉన్న సత్తుపల్లి నుంచి కొత్తగూడెం వెళ్తున్న ట్రైన్ పట్టాలపై రెండు భాగాలుగా విడిపోయి అక్కడే మృతి చెంది ఉన్నాడు. సోమవారం పనులకు వెళ్తున్న సమయంలో రవికిరణ్ షైని మృతదేహాన్ని చూసిన వారు పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కొత్తగూడెం జిల్లా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి సంబంధిత లాలుకు మృతుని సోదరుడుకు మృతదేహాన్ని అప్పగించారు. కొత్తగూడెంలోనే శ్మశాన వాటికలోనే అంత్యక్రియలు నిర్వహించి చేతులు దులుపుకున్నట్లు తెలుస్తోంది. కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా మరికొందరు ఈ మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా పోస్టుమార్టం నివేదిక వస్తే దాని ఆధారంగా కేసు నమోదు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇతర రాష్ట్రాల నుంచి వలస కూలీలుగా వస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన కూలీలకు రక్షణ కరువైందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఎక్కడో బీహార్ రాష్ట్రం నుంచి వచ్చి బతుకుదెరువు కోసం వచ్చిన వలస కూలీలు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని, కనీసం మృతదేహానికైనా తమ రాష్ట్రానికి తరలించకుండానే మధ్యవర్తులు వారు చేస్తున్న కష్టంలో కమీషన్ తీసుకుంటున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

### రెండు లారీలు ఢీ..డ్రైవర్‌కు గాయాలు

*మణుగూరు క్రైమ్,జనవరి 02 ప్రభాతవార్త:*



మణుగూరు మండలం విప్పల సింగారం,జీయం ఆఫీస్ కార్యాలయం టర్నింగ్ వద్ద సోమవారం రెండు బొగ్గులారీలు ఢీకొని డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..బిటిపిఎస్‌కు బొగ్గను రవాణా చేస్తున్న బొగ్గులారీ అదేవిధంగా కొండాపూర్‌కు బొగ్గను తరలిస్తున్న లారీ జీయం ఆఫీస్ టరి న్నింగ్ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు అతివేగంగా ఢీ కొన్నాయి. ఈ ఘటనలో కొండాపూర్ వెళ్లే లారీ డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. రెండు లారీల డ్రైవర్లు ట్రిప్పులు ఎక్కువగా వేయాలనే అత్యాశతో అతివేగంగా లారీలను నడపడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో రెండులారీల ముందు భాగాల క్యాబిన్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రాణ నష్టం జరగక పోవడంతో పెను ప్రమాదం తప్పింది. లారీ డ్రైవర్‌ను మణుగూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### నేడు జరిగే సేవ్ కాంగ్రెస్‌ను విజయవంతం చేయండి

*టేకులపల్లి, ప్రభాతవార్త:*

నేడు మండల కేంద్రంలో జరిగే సేవ్ కాంగ్రెస్ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య దళ్‌సింగ్‌నాయక్, పిఎసీఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంకు జిల్లాలోన నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల అద్యక్షులు హాజరు అవుతున్నారని కావున మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# మెరుగైన వైద్య సేవలను అందిస్తాం...

## నూతన డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీష



*కామేపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:*

మెరుగైన వైద్య సేవలను రోగులు, ప్రజలకు అందించి వైద్య వృత్తికే వన్నెతెచ్చి ఆదర్శంగా నిలుస్తామని నూతన డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీషలు స్పష్టం చేశారు.కామేపల్లి పీహెచ్‌సీలో సోమవారం బాధ్యతలను స్వీకరించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రసంగించారు.అందరికీ ఆరోగ్యాన్ని అందించడమే ధ్యేయంగా పని చేస్తామన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సైతం అధిగమించడం జరుగుతుందన్నారు.సాధారణ కాన్పుల సంఖ్యను పెంచి కామేపల్లి పీహెచ్‌సీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తాము చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.అందరి సహకారం, కృషి వల్లనే లక్ష్యం సిద్దిస్తుందన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు.సమయపాలనలు కచ్చితంగా పాటించడం జరుగుతుందన్నారు.కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇరువురు డాక్టర్లను వైద్య సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి సత్కరించారు.ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో బి.దూప్‌సింగ్, హెల్త్ సూపర్ వైజర్ ఎం.రాజు, స్టాఫ్ నర్స్ పుష్పలత, నేత్ర వైద్య సహాయక నిపుణులు మహేంద్రకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ కల్లూరి ఉమామహేశ్వరరావు, ఫార్మసిస్ట్ సిరాజ్‌ఉన్నీషా బేగం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వర ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

## - మై హోం ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు

*మేళ్ళచెరువు జనవరి 2 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ముక్కోటి ఏకాదశి ఉత్సవ అభిషేక కార్యక్రమాలలో మై హోం ఇ ండస్ట్రీయస్ పరిశ్రమ ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు దంపతులు పాల్గొనా న్నరు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామివారి ఆలయ మునకు కలర్స్ వేయిస్తామని, మార్బుల్ స్టోన్స్ వేయిస్తామని, భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామని అన్ని విధాలుగా గొప్పగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆలయ మర్యాదలతోశ్రీనివాసరావు దంపతులను ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార ్యక్రమాలలో సిద్ధం వెంకటరత్నం లక్ష్మిదేవి, నరగిరినాదుని నర్సింహాచార్యులు లక్ష్మి, తరుణాచార్యులు, ఆలయ కమిటిల, ఉత్సవ కమిటిల సభ్యులు పాల్గొనా న్నరు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలు



*పెనుబల్లి, జనవరి 2, ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలైన సంఘటన సోమవారం రాత్రి పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని వీయం. బంజర్ గ్రామంలో సోమవారం రాత్రి రోడ్డు దాటుతున్న పల్లపోతు కృష్ణారావు అనే వ్యక్తిని ద్విచక్ర వాహనంపై వస్తున్న తేజావత్ ఈశ్వర్ ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా, స్థానికులు చికిత్స నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన వేంకటేశ్వరుడు



*అన్నపురెడ్డిపల్లి, జనవరి 02, ప్రభాతవార్త*

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామివారు సోమవారం ఉత్తద్వారంలో భక్తులకు దర్శన మిచ్చారు. తెల్లవారు జామునుండే భక్తులు ఆలయానికి పోటెత్తారు. గోవిందనామాలతో ఆలయం మార్మోగింది. తహశీల్దార్ భద్రకాళి దంపతులు స్వామివారిని దర్శించుకునిప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. భక్తులకుఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

# .ఘనంగా ఏకాదశి వేడుకలు



*దమ్మపేట రూరల్ ,జనవరి 2 ప్రభాతవార్త :*

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా స్థానిక మండల కేంద్రంలో పలు వైష్ణవ ఆలయాలలో ఉత్తర ద్వారా దర్శనం ఘనంగా జరిపారు. ముఖ్యంగా గొర్రెగుట్ట లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో వేదపండితులు అర్చకులు విజయసారధి ఆధ్వర్యంలో , మండల కేంద్రంలోని సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకులు శ్రీనివాసా చార్యులు ఆధ్వర్యంలో ఉత్తరద్వార దర్శనం కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు క్యూలో నిలబడి స్వామి వారి దర్శనం గావించారు. దీనితో వైష్ణవ ఆలయాలు నమో నారాయణాయ అంటూ భక్తుల శరణుఘోషతో మారు మ్రోగాయి. వైకుంఠ ఏకాదశి పర్వదినం నాడు సాక్షాత్తు విష్ణుమూర్తి ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులకు దర్శనం ఇస్తారని పురాణాలు ,ఇతిహాసాలు వెల్లడిస్తుండటంతో భక్తులు విశ్వాసపాత్రులు కాగలిగారు. కార్యక్రమంలో గొర్రెగుట్ట నిర్వాహకులు కూచిపూడి రామచంద్రయ్య, ధనేకుల కృష్ణారావు, రావు రఘు, కోండ్రు మురళి ,సత్యనారాయణ, ఓబుల సత్యం,యలమంచిలి రమణ, వేణుగోపాల స్వామి నిర్వాహకులు పసుమర్తి సత్యనారాయణ, దారా గోపీ, పసుమర్తి వీరేశ్వరరావు, దారా తాతారావు తదితరులు ఉన్నారు.

# నూతన డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఆర్ఎంపిలు

*కామేపల్లి, ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా బాధ్యతలను స్వీకరించిన డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీషలను కామేపల్లి మండల గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆ సంఘం ప్రతినిధి బృందం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి సత్కరించారు.ఈనెల 8వ, తేదీన నిర్వహిస్తున్న సంఘ సమావేశంకు వారిని ఆహ్వానించారు.డాక్టర్లను సన్మానించిన ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మండల అధ్యక్షులు బందెల నాగేశ్వరరావు, జిల్లా నాయకులు ఆకారపు అమృతరావు, దారా సుందర్‌రావు, రచ్చ అప్పారావు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా పొదెం వీరయ్య పుట్టినరోజు వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యుడు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య జన్మదినం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు మందా నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. మచ్చలేని మనస్సున్న నాయకుడు జననేత వీరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాసికంటి నాగమురళి, పోలుకొండ ప్రభాకర్, లక్ష్మణ్, భజన సతీష్, వెంకటేశ్వర్లు, వెంకట నరసమ్మ, పద్మ, సంధ్య, మాణిక్యమ్మ, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయంలో పూర్ణాహుతి కార్యక్రమం

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాకలోని సాకేతపురం ఆంజనేయస్వామి వారి ఆలయంలో ఉదయం నుండి స్వామివారికి అభిషేకం, వస్త్రాలంకరణ, అష్టోత్తరం, ఆకుపూజ వంటి పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ ఛాలీసా మండల పారాయణం ముగింపు సందర్భంగా పూర్ణాహుతి కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో భాగంగా 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాకేతపురం హనుమాన్ చాలీసా భక్తబృందం, సాకేతపురం ఆంజనేయస్వామి సేవా సమితి సభ్యులు, గ్రామప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటీసీని పరామర్శించిన నవీన్ బాబు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ప్రముఖ సామాజికవేత్త నవీన్‌బాబు బూర్గంపహాడ్ మండలంలోని నాగినేనిప్రోలురెడ్డిపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటీసీ బోసం శివారెడ్డికి కాలు ఆపరేషన్ చేయించుకుని ఇటీవల హస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకుని సోమవారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించాడు. ఆరోగ్యం విషయాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులతో మాట్లాడారు. భవిష్యత్తులో అవసరం వస్తే తాను సహాయం చేస్తానని తెలిపారు.

## మాజీ మంత్రి తుమ్మలకు టిటిడీ డైరీ, క్యాలెండర్ అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు దుమ్ముగూడెం మండల లక్ష్మీనగరం గ్రామనివాసి టిటిడి హెచ్‌డీపీపీ ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి సోమవారం టిటిడి 2023 డైరీ, క్యాలెండర్‌ను అందజేశారు. పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కొందరు రాజకీయ, వైద్య, విద్య, ప్రముఖులు, మర్యాదపూర్వకంగా కలిసి 2023 దైనందిని, క్యాలెండర్‌ను అందజేశారు.

# ఈ మలుపులు నరకానికి పిలుపులు

**-ప్రాణాలు పోయినా**

**పట్టించుకోని అధికారులు**

**-ఇకనైనా కళ్ళు తెరవాలి**

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని సారపాక ప్రాంతంలో ప్రమాదకరమైన మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరిగిన నరకానికి పిలుపుగా మారాయి. గాంధీనగర్ వెళ్ళే మార్గ సమీపాన గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ దుర్మరణం పాలైంది. సారపాక ప్రధాన కూడలి గూండా బూర్గంపహాడ్ వెళ్ళే దారిలో పెట్రోల్ బంకు సమీపాన ప్రమాదకరంగా మూలమలుపుతో ఆదివారం అర్ధరాత్రి ఓ లారీ పల్టీ కొట్టింది. అదృష్టవశాత్తు డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడి ఊరిలి పీల్చుకున్నాడు.



ఈ ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేయాలని, అలాగే గాంధీనగర్ వెళ్ళే దారిలో సంత ఏర్పాటు చేసే ప్రాంతంలో డివైడర్ మధ్యలో నాటిన మొక్కలు ఏపుగా పెరగడంతో అటుగా వచ్చే భారీ వాహనాలు సైతం కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో బారికేడు, వేగ నిరోధకాలు (జీబ్రా గీతలు) ఏర్పాటు చేయాలని, బీపీఎస్ స్కూల్ సమీపంలో ఉన్న మరో ప్రమాదకరమైన మూలములుపు నందు బారికేడ్లు ఏర్పటు చేయాలని మరోసారి ప్రమాదాలు జరిగిన ప్రాణాలు పోయే వరకు చూస్తూ ఉండక ఇకనైనా సంబంధిత అధికారులు కళ్ళు తెరవాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## విద్యార్థులకు పాఠ్యసామాగ్రి పంపిణీ

చర్ల, ప్రభాతవార్త :

చర్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమురాయ దళపతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్ తదితర పాఠ్యసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు కొండా చరణ్ మాట్లాడుతూ .. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఉన్నత చదువు పేదరికంను నిర్మూలిస్తుందని, విద్యార్థులు ఉన్న విలువలను కలిగిఉండాలని, సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలని అన్నారు. నేను చదివిన పాఠశాలలో మొదటి సేవా కార్యక్రమం చేయడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ నూతనోత్స హంతో మరింత ముందుకు కొనసాగిస్తామని అన్నారు. సేవా దృక్పధంతో ముందుకు సాగే ఈ సంస్థకు ప్రజల మద్దతు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ సెక్రటరీ కొండా కౌశిక్, పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు ముసలి సతీష్, పీడీఎస్‌యూ మండల నాయకుడు ఎం.శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరద్వారదర్శనానికి విచ్చేసే భక్తులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మిరియాల పాలు పంపిణీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వార దర్శనానికి విచ్చేసిన భక్తులకు రాయల్ ప్యాలస్ వద్ద రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో 5వేల మంది భక్తులకు మిరియాల పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు వీసం వసంతరావు, కార్యదర్శి రమేష్, ప్రోగ్రాం చైర్మన్ అజయ్‌కుమార్, ట్రైనర్ నాగేశ్వరరావు, మునికేశవ్, శ్రీమహాలక్ష్మి, వందవాసు శ్రీనివాస్, మధు సూదర్శన్, చలపతి, నరేందర్‌రెడ్డి, రజనీ, వాహిని తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దుమ్ముగూడెం కాంగ్రెస్ నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య జన్మదినం సందర్భంగా దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు సోమవారం ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. భద్రాచలం ఎమ్మెల్యేగా ఉంటూ నియోజకవర్గ ప్రజలకు సేవలందించాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, తోటమళ్ళ సంగీతరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోడి చంటి, ఉబ్బా వేణు, కనుబుద్ది దేవా, మహిళా నాయకురాలు కుమారి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తునికాకు బోనస్ అమలు కోసం సిద్ధంకండి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలంలో కారం పుల్లయ్య అధ్యక్షతన జరిగిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారు రవికుమార్ మాట్లాడుతూ .. తునికాకు బోనస్ జనవరి ఫిబ్రవరి నెలలో అటవీ శాఖ అధికారులు తొలి కాపు బోనస్ ఎవరెవరికి ఎంతెంత రావాలో లెక్కలు వెంటనే రెడీ చేసి సిద్ధంగా ఉంచాలని తరతరాలుగా సాగుచేసే భూములకు అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాలని, లేదంటే టిఏజీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరిక చేశారు. ఈ మేరకు భద్రాద్రికొత్తగూడెం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సమావేశం భద్రాలంలో జరిగింది. తునికాకు బోనస్ ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేలు మొదలుకొని రూ.50వేలు వరకు వచ్చే వకాశం ఉందని, ఇది ఏడు సంవత్సరాలకు సంబంధించిందని టీఏస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారు రవికుమార్ గుర్తుచేశారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు సరియం కోటేశ్వరరావు, సున్నం గంగ, కోలా ప్రవీణ్, అపకా రంగయ్య, మచ్చా పుల్లయ్య, కొర్సా రవి తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌టీయూసీ క్యాలెండర్ ఆవిష్కరణ

సారపాక, ప్రభాతవార్త :

ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్ భద్రాచలం నందు గుర్తింపు పొందిన సంఘం అయిన టీఎన్‌టీయూసీ 2023వ సంవత్సర నూతన క్యాలెండర్‌ను యూనిట్ హెడ్ సిద్ధార్థమహంతి, టిఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, హెచ్‌ఆర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్యాంకిరణ్, టిఎన్‌టీయూసీ చైర్మన్ గళ్ళ నాగభూషయ్య చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఎన్‌టీయూసీ అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్ మాట్లాడుతూ.. యూనిట్‌హెడ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ నూతన సంవత్సరం అందరికి మంచి జరగాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ రాంబాబు, టీఏస్ భాస్కర్, శైలేందర్‌సింగ్, టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి, జీవన్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, హెచ్‌ఆర్ మేనేజర్‌లు మరదాన శ్రీనివాసరావు, నాగరాజన్, రామారావు, విష్ణుదత్, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైభవోపేతంగా ముక్కోటి పర్వదినం

**-ఆలయాలకు బారులు తీరిన భక్తులు**

మధిరటౌన్, జనవరి02(ప్రభాతవార్త)

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం పలు వైష్ణవాలయాలలో ఉత్తరద్వారదర్శనంతో స్వామివార్లను దర్శించుకుని భక్తులు పూజలు నిర్వహించుకున్నారు. మధిర పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో గడిచిన పదిరోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో బాగంగా ఆదివారం రాత్రి స్వామివారికి తెప్పోత్సవం కార్యక్రమాన్ని ఆలయకమిటి, అర్చకులు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామునే స్వామివారి ఉత్సవవిగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి ఉత్తరద్వారదర్శనం ద్వారా భక్తులకు దర్శనాన్ని కల్పించడంతో వందలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అలాగే పట్టణంలోని శ్రీలక్ష్మీపద్మావతీసమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో కూడా వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఉత్తరద్వారదర్శనం, ప్రత్యేకపూజలను నిర్వహించారు. ఆలయకమిటి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పించారు.



## సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్‌లు

**-అక్రమ అరెస్టలతో ఉద్యమాన్ని ఆపలేరన్న సర్పంచ్‌లు**

మధిరటౌన్,జనవరి02(ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయితీల సర్పంచ్‌ల సమస్యలు, నిధులమళ్ళింపులపై ప్రభుత్వవిధానాలను నిరసిస్తూ కాంగ్రెస్‌పార్టీ సోమవారం నిర్వహించతలపెట్టిన చలో హైదరాబాద్‌ను పోలీసులు ముందస్తు అరెస్ట్‌లతో నిలువరించారు. రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపులో బాగంగా హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించతలపెట్టిన ధర్నాకు బయలుదేరిన చిలుకూరు,రొంపిమళ్ళ, సిద్దినేనిగూడెం గ్రామాల సర్పంచ్‌లు నిడమానూరి సంధ్యవంశీ, మదార్‌సాహెబ్,పులిబండ్లచిట్టిబాబులను మధిర రూరల్ పోలీసులు ముందస్తు అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అలాగే మధిర పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో పట్టణానికి చెందిన మున్సిపల్‌కౌన్సిలర్ కోనధనికుమార్ తో పాటు నాయకులు షేక్‌బాజీ,గద్దలలాలయ్య, మోదుగు బాబు, గద్దలవిజయ్‌లను టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నామంటూ రాష్ట్రప్రభుత్వం గ్రామాల సర్పంచ్‌లను అప్పులపాలు చేస్తూ అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడేదిశగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయకుండా పంచాయితీకి రావాల్సిన ఫండ్‌లను దారిమళ్ళిస్తూ ప్రభుత్వం స్థానికపాలనను నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. స్వాతంత్య్రం వచ్చిన తరువాత ఏప్రభుత్వాలు ఈవిధంగా పాలనసాగించలేదని, బంగారు తెలంగాణ అంటూ ప్రచారాల ఆర్భాటాలు, నిర్బంధ విధానాలను పాలకులు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే సర్పంచ్‌లకు, గ్రామపంచాయితీలకు రావాల్సిన నిధులను విడుదల చేయాలని డిమాండ్‌చేసారు. ప్రభుత్వం చట్టాన్ని అడ్డుపెట్టుకుని అణిచివేతతో ఉద్యమాన్ని అపలేరని, ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# ఎమ్మెల్యే కందాళ క్యాలెండర్ ఆవిష్కరణ

**క్యాలెండర్ ఇంటింటికి పంపిణీ**

తిరుమలాయపాలెం, (ప్రభాతవార్త)



మండల పరిధిలోని జల్లెపల్లి గ్రామంలో మంగళవారం కందాళ ఉపేందర్‌రెడ్డిచే రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌నీ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, శైలజలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తెలంగాణలో అమలుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని రానున్న అసెంబ్లీ ఎలక్షన్లలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పాలేరులో కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఏ కుటుంబంలో ఆపద వచ్చిన నేనున్నానంటూ వచ్చే వ్యక్తి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అని అన్నారు. నియోజకవర్గంలో బాధిత కుటుంబాలకు సొంతంగా ఆర్థిక భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించి పేద ప్రజలకు నేనున్నానంటూ ధైర్యం చెప్పిన ఘనత ఆయనదే అన్నారు. జల్లేపల్లి గ్రామంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు ఎమ్మెల్యే కందాళ క్యాలెండర్ పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లెపల్లి సర్పంచ్ భాషబోయిన శైలజ, పుల్లారి ఏకాంబరం, లవంగి రాములు, వార్డు సభ్యులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రానైట్ రాళ్ల తరలింపులో నిబంధనలు పాటించాలి

మహబూబాబాద్, జనవరి 02, (ప్రభాతవార్త):



గ్రానైట్ రాళ్ల తరలింపులో నిబంధనలు పాటించాలని డిఎస్పీ పంతాటి సదయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు గ్రానైట్ రాళ్ళ తరలింపులో భాగంగా జిల్లా పరిధిలో ఉన్న గ్రానైట్ ఇండస్ట్రీ యాజమాన్యం, డ్రైవర్స్ తో నియమ నిబంధనలు పాటించాలని డిఎస్పీ సదయ్యతో పాటు రవాణాశాఖాధికారి రమేష్ రాథోడ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా గ్రానైట్ రాళ్ల తరలింపులో నిబంధనలు పాటించాలన్నారు. ఇటీవల కురవి మండలం శివారు సోమ్లా తండ వద్ద జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించిన విషయం విదితమే. కాగా ఇటువంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. సాధారణ క్వారీలలో లభించిన రా మెటీరియల్ నిర్ణీత కొలతల ప్రకారం కట్ చేసి ఓవర్ లోడ్ లిమిట్‌కు అనుగుణంగా మాత్రమే రవాణా చేయాలన్నారు. అదేవిధంగా తప్పనిసరిగా అనుభవం కలిగిన డ్రైవర్లను నియమించుకొని, ఆర్అండ్‌బి, మైనింగ్ యాజమానులకు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్సు సిఐ శ్రీనివాస్, పట్టణ సిఐ సతీష్, పాల్గొన్నారు.




## పీహెచ్‌సీ నూతన వైద్యాధికారి డా॥ వి స్రవంతి

బోనకల్, జనవరి 2, (ప్రభాతవార్త) :



బోనకల్ పీహెచ్‌సీ నూతన వైద్యాధికారి డా॥ స్రవంతి గత 4సంవత్సరాల నుండి కామేపల్లి పీహెచ్‌సీలో కాంట్రాక్ట్ వైద్యాధికారిగా పనిచేస్తూ రెగ్యులర్ వైద్యాధికారిగాఆ నియామక ఉత్తర్వులు తీసుకొని సోమవారం ఉదయం పీహెచ్‌సీ బోనకల్‌లో జాయిన్ అయ్యారు. నూతన వైద్యాధికారి డా॥ స్రవంతిని పీహెచ్‌సి సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా వైద్యాధికారి ప్రదీప్, సీహెచ్‌వో పి శ్రీనివాసరావు, సూపర్‌వైజర్స్ ఎం దానయ్య, స్వర్ణమార్త, డీఈవో నాగేశ్వరరావు, ఫార్మసిస్ట్ రాధాలత, కె భవాని, ఎల్‌టీ నాగరాజులు అభినందనలు తెలిపారు.

## సాయిస్ఫూర్తి డీపీవి విద్యార్థులకు మ్యాథ్స్ వర్క్‌షాప్



సత్తుపల్లి, జనవరి 02, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని బి. గంగారంలోగల సాయి స్ఫూర్తి డీపీవీ స్కూల్‌లో మ్యాథ్స్ వర్క్‌షాప్ నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ సీహెచ్. విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఇంపాక్ట్ మ్యాథ్స్ అకాడమి అధినేత, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డా. బి. సాయి కిరణ్ చే 8వ తరగతి నుంచి 12 తరగతి చదువుతున్నటువంటి విద్యార్థినీ, విద్యార్థులకు వేదిక్ మ్యాథ్స్ మరియు మెమొరి టెక్నిక్స్ మైండెన పవర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ మ్యాథ్స్ ఎగ్జిబిషన్‌లో 3వ తరగతి నుంచి 11వ తరగతి వరకు మొత్తం 600 మంది విద్యార్థులు 280 వరకు గల మోడల్స్‌ను ప్రదర్శించారు. డైరెక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గణిత సాధన విద్యార్థుల మేధస్సును పెంచు తుందన్నారు. యాజమాన్యం అవసరమయ్యే సహాయ సహకారా లను అందించడంలో ముందుంటుందన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ చిదానంద్ బి. పనేగావ్ మాట్లాడుతూ నేటి ఆధునిక పోటీ ప్రపంచానికి తగిన విధంగా విద్యార్థులు మ్యాథ్స్‌పై పట్టు సాధించాలని సూచించారు. సాయి స్ఫూర్తి హానరర్ చైర్మన్ డా. బండి పార్థసారథి ,డీపీవీ స్కూల్ చైర్మన్ దాసరి ప్రభాకర్ రెడ్డి, విపాసన ఎడ్యుకేషన్ ట్రస్ట్ బండి అన్విద, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## శవాలపై రాజకీయాలు చేయడం సిగ్గుచేటు



కురవి, జనవరి 02, (ప్రభాతవార్త):

మూడు రోజుల క్రితం చిన్నగూడూరు మండలం, మంగోరిగూడెం గ్రామానికి చెందిన కూలీలు మహబూబాబాద్ వైపు ఆటోలో వెళ్తున్న క్రమంలో కురవి ప్రాంతంలోనే గ్రానైట్ లారీపై ఉన్న బండరాయి పడి ముగ్గురి ప్రాణాలను తీసిన సంఘటనపై కొంతమంది రాజకీయం చేయడం సిగ్గుచేటని బిజెపి రాష్ట్ర కమిటి కార్యవర్గ సభ్యులు వెదవల్లి రాజవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం మంగోరిగూడెం గ్రామానికి వెళ్లి మృతి చెందిన కుటుం బాలతో పాటు గాయపడినవారి కుటుంబాలను పరామర్శించి సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు రాజకీయ ఒత్తిడులకు తలొగ్గకుండా పూర్తి స్థాయిలో విచారణ చేసి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండు చేశారు.




# ఐటిడిఏ పీవోకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తహసిల్దార్‌లు

*భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త :*

భద్రాచలం డివిజన్‌లోని తహసిల్దార్‌లు, ఐటిడిఏ సిబ్బంది సోమవారం ఐటిడిఏ కార్యాలయంలోని పీవో ఛాంబర్‌లో ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రును మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్‌లోని తహసిల్దార్‌లు మెమోంటోను అందజేశారు. అనంతరం ఐటిడిఏ కార్యాలయంలో పనిచేయుచున్న వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు, పీవోకు పూలబోకేలు అందించి శుభాకంక్షలు తెలిపారు. అనంతరం పీవో మాట్లాడుతూ .. ప్రభుత్వ ఉద్యోగం అనేది చాలా బాధ్యతతో కూడుకున్నదని, మనమంతా ఆదివాసీ గిరిజనుల సంక్షేమం కొరకు వారికి సేవలు అందించడానికి పనిచేస్తున్నామని, మన యొక్క విధులను బాధ్యతగా నిర్వహించి గిరిజనులకు మరింత సేవలు అందించడానికి ఆదివాసీ గిరిజన గ్రామాలలో పనిచేయుచున్న ఉద్యోగులు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తమ యొక్క విధులు నిర్వహించి గిరిజన కుటుంబాలకు ఇబ్బందులు కలిగించకుండా విస్తృతంగా సేవలు అందించిన వారి యొక్క మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ తహసిల్దార్ భగవాన్‌రెడ్డి, టిడిఆర్‌వోఎఫ్ఆర్ శ్రీనివాస్, కార్యాలయంలో పనిచేయుచున్న వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.



# డైరెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగ సంఘాలు

*కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:*



సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) చంద్రశేఖర్‌కు సోమవారం హెడ్డాఫీస్‌లోని తన ఛాంబర్‌లో సింగరేణి ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జీఎం పర్సనల్ ఆనందరావు ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఆయన సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు, మాల కొండయ్య, జీఎం వైజీకే మూర్తి, సాయికృష్ణ, మురళి, విజేందర్‌లు పాల్గొన్నారు.

# మండలానికి చేరుకున్న భగవద్గీత ధర్మ ప్రచార రథం

*సుజాతనగర్, జనవరి 2 - ప్రభాతవార్త:*



హిందూ ధర్మ పరిరక్షణకై ఇస్కాన్ టెంపుల్ హైదరాబాద్ కూకట్‌పల్లి ఆధ్వర్యంలో భగవద్గీత ధర్మ ప్రచార యాత్ర రథం సోమవారం సుజాతనగర్ మండలానికి చేరుకుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 45 రోజుల పాటు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 4న త్రిదండి చిన్నజీయర్ స్వామి వారిచే హైదరాబాద్‌లో ప్రారంభమైన ఈ యాత్ర తెలంగాణ రాష్ట్రం మొత్తం సాగనుంది. 29వ రోజు సోమవారం వేపలగడ్డ గ్రామం చేరుకోవడంతో కోదండరామస్వామి ఆలయం వద్ద భక్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ప్రచార రథానికి హారతులు ఇస్తూ కొబ్బరికాయలు కొట్టి రామాలయంలో పూజలు చేశారు. అనంతరం చెన్నకేశవ స్వామి గుడి ఆధ్వర్యంలో సుజాతనగర్‌లో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కారర్యక్రమంలో ఇస్కాన్ కూకట్‌పల్లి ప్రెసిడెంట్ మహాశ్రింగ్ దాస్, మనోజ్ అగర్వాల్, సునీల్ రాఠి, శ్యాం సుందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, లెనిన్, లక్ష్మీనారాయణ రెడ్డి, గోపాల్‌రెడ్డి, కోటిరెడ్డి, ఏలూరి రవీందర్‌లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు

*ములకలపల్లి, జనవరి 2 ప్రభాతవార్త :*

కేంద్రం గ్రామాభివృద్ధి కోసం పంచాయతీలకు విడుదల చేసిన నిధులను గ్రామసర్పంచ్‌లకు తెలియపర్చకుండా నిధులను మళ్లించిన అంశంపై తెలంగాణ రాష్ట్ర పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఇందిరాపార్కు వద్ద సోమవారం ధర్నాకు పిలుపునిచ్చారు. అందుకు అశ్వారావుపేట నియోజకవర్గంలో ములకలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు అక్కడకు వెళ్లనీయకుండా పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ముందస్తు అరెస్టు అయిన వారిలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు పేటేటి నర్సింహారావు, పాలకుర్తి రవి, యూత్ అధ్యక్షుడు ఎండీ.జాహీర్ ఉద్దీన్, సీనియర్ నాయకులు కొప్పుల రాంబాబు, సడియం ప్రసాద్, బండి ధర్మరాజు, కోండ్రు భాస్కర్, పొడియం రాజారావు, సున్నం నాగేష్, సున్నం నాగరాజు, పెండ్యాల నాగు, వనమా విశ్వేశ్వరరావు, పూనెం వెంకటేష్, నాగరాజు తదితరులు ఉన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు క్యాలెండర్ ఆవిష్కరణ

*కొత్తగూడెం లీగల్, జనవరి 2 - ప్రభాతవార్త:*




ప్రముఖ న్యాయవాది డాక్టర్ మద్ది శ్రీనివాసరెడ్డి అచ్చు వేయించిన కోర్టు క్యాలెండర్‌ను జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్‌రావు ఆవిష్కరించారు. క్యాలెండర్ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని క్రింది కోర్టులకు, జిల్లా కోర్టులకు, తెలంగాణ హైకోర్టుకు ట్రిబ్యునల్స్‌కు, లేబర్ కోర్టులకు ఉపయోగపడుతుందని, న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగం మాధవరావు, మునిగడప వెంకటేశ్వర్లు, ఆర్తీ మక్కడ్, సునంద, పోసాని రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపురం రెగ్యులర్ వైద్యాధికారిగా డా.చైతన్య

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం పీహెచ్‌సీ రెగ్యులర్ వైద్యాధికారిగా డాక్టర్ ఆర్.ప్రకాష్‌చైతన్య సోమవారం పూర్తి బాధ్యతలను స్వీకరించారు. ఇంచార్జ్ వైద్యాధికారిగా ఉన్న డా.బాలాజీనాయక్ నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. గత నాలుగు సంవత్సరాలుగా డా.చైతన్య నర్సాపురం పీహెచ్‌సీలో, దుమ్ముగూడెం మండలంలోని వివిధ పీహెచ్‌సీలలో కాంట్రాక్ట్ వైద్యాధికారిగా పనిచేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ వైద్యాధికారుల నియామకాన్ని చేపట్టడంతో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ డైరెక్టర్ డా.శ్రీనివాసరావు ఉత్తర్వుల మేరకు జిల్లా వైద్యశాఖ అధికారి డా.శిరీష ఆదేశాలతో నర్సాపురం రెగ్యులర్ వైద్యుడిగా సోమవారం డా.చైతన్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నర్సాపురం వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది డా.చైతన్యను సన్మానించారు. డా.చైతన్య దుమ్ముగూడెం మండల నివాసి కావడంతో మండల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తానని జిల్లా ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పావని, సూపర్‌వైజర్‌లు రాంబాయమ్మ, లక్ష్మీ, స్టాఫ్‌నర్స్ భారతి, రమాదేవీ, పార్మాసిస్టు హేమ, ల్యాబ్ టెక్నిషియన్స్ శ్రీదేవీ, పలువురు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# న్యాయసేవాధికారి సంస్థ కార్యాలయం ప్రారంభం

*కొత్తగూడెం లీగల్, జనవరి 2 - ప్రభాతవార్త:*



జిల్లా న్యాయ సేవాధికారి సంస్థను సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఉత్తర్వుల మేరకు 23 జిల్లాల్లో వర్చువల్‌లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్యాట్రన్ ఇన్ చీఫ్ తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ జస్టిస్ ఉజ్జల్ భుయాన్, ఎగ్జిక్యూటీవ్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ జస్టిస్ నవీన్‌రావు, జిల్లా అడ్మినిస్ట్రేటీవ్ జడ్జి జస్టిస్ రాధారాణి, గోవర్ధన్‌రెడ్డిలు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి ఎం.శ్యాంశ్రీ, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# రాఘవ అరాచకాలకు బలైన రామకృష్ణ కుటుంబం

**- బీజేపీ రాష్ట్ర నాయకుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 2 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కుమారుడు వనమా రాఘవేందర్‌రావు అరాచకానికి పాల్వంచకు చెందిన రామకృష్ణ కుటుంబం బలై ఏడాది అవుతుందని, ఆ కుటుంబం ఆహుతి కారకులైన రాఘవేందర్‌రావుకు సరైన శిక్ష పడాలని బీజేపీ సీనియర్ నాయకుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆ కుటుంబం బలై ఏడాది అవుతున్న సందర్భంగా సోమవారం రామకృష్ణ కుటుంబానికి నివాళి అర్పించారు. రామకృష్ణ కుటుంబం రాఘవేందర్‌రావు అఘాయిత్యానికి మంటల్లో కాలిపోయి ఏడాది అవుతున్న సందర్భంగా రామకృష్ణ, వారి కుటుంబం ఎదుర్కొన్న ఇబ్బందులను ఈ సందర్భంగా గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో పైడిపాటి రవీందర్, గాంధీ, రవి, ప్రవీణ్‌లు ఉన్నారు.



# హెడ్డాఫీస్‌లో నూతన సంవత్సర వేడుకలు

*కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:*

సింగరేణి హెడ్డాఫీస్ ఆవరణలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ (ఓపీ అండ్ పా) చంద్రశేఖర్, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) సత్యనారాయణరావులు పాల్గొని కేక్ కట్ చేసి సింగరేణీయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో కార్మికులు, వారి కుటుంబ సభ్యులందరూ సుభిక్షంగా ఉండాలని, అడ్డంకులను అధిగమించి సంస్థ అభివృద్ధికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్



జీఎంలు బసవయ్య, ఆనందరావు, ఎస్‌వోటు డైరెక్టర్ పా వెంకటేశ్వర్లు, చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ శశిధర్‌రావు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ హనుమంతరావు, ఏజీఎం పర్సనల్‌లు కవితా నాయుడు, బీఆర్ దీక్షితులు, డీజీఎం పర్సనల్‌లు శ్రీనివాసరావు, ధన్పాల్ శ్రీనివాస్, జీవీకిరణ్‌కుమార్, ఏజీఎం మురళీధర్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 4న జిల్లా యువకళాకారుల ఎంపిక

*కొత్తగూడెం టౌన్, జనవరి 2 - ప్రభాతవార్త:*



జాతీయ యువజనోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలను ఈనెల 4వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి సీతారాం తెలిపారు. కొత్తగూడెం క్లబ్‌లో జానపద నృత్యాలు, జానపద గేయాలు, ప్రకాశం స్టేడియంలో కబడ్డీ సెలక్షన్ ట్రయల్స్ ఉంటాయని, 15 నుంచి 29 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువతీ యువకులు అర్హులని చెప్పారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని చెప్పారు.

## కూలీలతో కలిసి వరినాట్లు వేసిన మాజీ ఎమ్మెల్యే తాటి

*ములకలపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:*



ఓ మాజీ ఎమ్మెల్యే కూలీలతో కలిసి వరినాట్లు వేసిన సంఘటన మండల పరిధిలోని సీతారాంపురంలో సోమవారం జరిగింది. పరిచయం అక్కరలేని పేరు, రెండు సార్లు ఎమ్మెల్యే, ఒకసారి రాష్ట్ర ట్రైకార్ చైర్మన్‌గా పనిచేశారు. ఇలా చెబితే ఎవరికైనా అర్థంకాకమానదు…అతను తాటి వెంకటేశ్వర్లు అని. ఈయన ప్రయాణంలో ఏ చిన్న సందర్భం ఎదురైనా అందులో వెంటనే పరకాయ ప్రవేశం చేస్తారంటే అతిశయోక్తి కాదు. ప్రజలతో సరదాగా కలివిడిగా ఉంటారు. మాటామంచి ఏర్పరుచుకు ంటారు. సోమవారం కూడా ఓ సందర్భం ఎదురైంది. అదేమిటంటే మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ములకలపల్లి మండలం మీదుగా వెళుతున్న సందర్భంలో సీతారాంపురం గ్రామంలో రోడ్డు పక్కన వరినాట్లు వేస్తున్న కూలీలను చూసి ఆగిపోయారు. అంతే…అనుకున్నదే తడవుగా పొలంలోకి దిగి కూలీలతో కలిసి వరినారు కట్టలు చేతబట్టి మరీ నాట్లు వేసి అక్కడున్న వారిని ఆశ్చర్యానికి గురిచేశారు. వరినారు కట్టలు మోయడం, నాట్లువేయడంతో అక్కడున్న కూలీలను ఉత్సాహపరిచారు. నియోజకవర్గ మాజీ ప్రజా ప్రతినిధిగా ఉండి కూడా కూలీలతో కలిసి వరినాట్లు వేసిన విషయం అక్కడున్న వారికి గొప్ప సందర్భంగా కనిపించడం విశేషం.

## సెంట్రల్ వర్క్‌షాప్‌లో నూతన సంవత్సర వేడుకలు

*కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:*



సింగరేణి కార్పోరేట్ పరిధిలోని సెంట్రల్ వర్క్‌షాప్‌లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జీఎం గణపతిరావు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కార్పోరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, జేబీ కుమార్, బ్రాంచి సెక్రటరీ జే.శ్రీనివాస్, చిన్ని, వెంకట్‌రెడ్డి, పిట్ సెక్రటరీ సునీష్ నాయక్, అంజద్, శ్రీనివాస్ యాదవ్, డీవైజీఎం రమేష్‌బాబు, ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## సింగరేణి బహుముఖ ప్రగతికి దర్పణంగా క్యాలెండర్

*కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:*




సింగరేణి సంస్థ సాధిస్తున్న బహుముఖ ప్రగతికి, సంక్షేమానికి, సేవలకు దర్పణంగా సింగరేణి వార్షిక క్యాలెండర్ 2023ను రూపొదించడం జరిగిందని, సింగరేణి ఉద్యోగులందరికీ పంపిణీ చేస్తున్నామని జీఎం కో ఆర్డినేషన్ ఎం.సురేష్ అన్నారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సోమవారం ఉదయం సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గత రెండు సంవత్సరాలుగా క్యాలెండర్‌ను ప్రచురించలేదని, అయితే గత నెలలో ఈ నిబంధనలను సడలించి క్యాలెండర్ల ప్రచురణకు కేంద్రం అనుమతి ఇచ్చిందని అన్నారు. ఈ నేపథ్యంలో సంస్థ సీఎండీ శ్రీధర్ ఆదేశానుసారం అతి తక్కువ సమయంలోనే సింగరేణి ప్రగతి, సంక్షేమానికి సంబంధించిన అన్ని అంశాల చిత్రాలను పొందుపరుస్తూ క్యాలెండర్లను రూపొందించడం జరిగిందన్నారు. జీఎం మార్కెటింగ్ సూర్యనారాయణ, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఎన్‌వీ రాజశేఖర్‌రావు, టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డి, అడ్మినిస్ట్రేటీవ్ మేనేజర్ భాస్కర్, అన్న విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీ వర్ధన్ వర్ధంతి

*ములకలపల్లి, జనవరి 2 ప్రభాతవార్త :*

ములకలపల్లి మండల కేంద్రంలో సీపీఐ పార్టీ జాతీయ మాజీ దివంగత నాయకులు ఏపీవర్ధన్ 7వ వర్ధంతిని సోమవారం నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. పోరాటపటిమ, ఆశయ సాధనకు కార్యకర్తలు, ట్రేడ్ యూనియన్ నాయకులు స్పూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని మహ్మద్ యూసుఫ్ పిలుపునిచ్చారు. కార్మికుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి జైలు జీవితం కూడా అనుభవించిన చరిత్ర వర్ధన్‌ది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ సహాయ కార్యదర్శి రమేష్, వీరునాయక్, ముస్కురెడ్డి, వెంకటరెడ్డి, బండ్ల భద్రం, మోటార్‌రవి, మేకా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వ్యాపారస్తులు

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 2 - ప్రభాతవార్త:*



నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ఎస్పీ వినీత్‌ను స్థానిక ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. భవాని ప్రసాద్, పల్లపోతు వాసు, అనూప్ కండేల్‌వాల్ కలిసి శాలువతో గౌరవించి బొకేలు అందించారు. వ్యాపారస్తులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని, వ్యాపారస్తులందరికీ ఈ సందర్భంగా ఎస్పీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత కోచింగ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 2 - ప్రభాతవార్త:*



ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో బోర్డాఫ్ ఇంటర్మీడియట్ ఉత్తర్వుల అనుసారం ఉచిత జేఈఈ, నీట్, ఎంసెట్ ప్రోగ్రాంను ఏర్పాటు చేశామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంటర్ నోడల్ ఆఫీసర్ సులోచనారాణి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ కత్తి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కోచింగ్‌కు సంబంధించిన అనేక విషయాలు తెలిపారు. అధ్యాపకుల సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పోలీసుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నాయకులు

*చంద్రుగొండ, జనవరి 2 - ప్రబాతవార్త:*



చంద్రుగొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. గ్రామాభివృద్ధి కోసం పంచాయతీలకు విడుదల చేసిన నిధులను గ్రామ సర్పంచ్‌లకు తెలియపర్చకుండా నిధులను మళ్లించిన అంశంపై తెలంగాణ రాష్ట్ర పీసీసీ రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఇందిరాపర్కు వద్ద సోమవారం తలపెట్టిన ధర్నాకు మండలం నుంచి నాయకులు బయల్దేరారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకొని ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ నాయకులు జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కొదుమూరి దయాకర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు కేశబోయిన నరసింహారావు, అంతటి రామకృష్ణ, అన్వర్, చాపలమడుగు రాములు, మనోహర్, కన్నయ్య, బాబా, బుడగం కృష్ణవేణి, మాజీ సర్పంచ్ రుక్మిణి, సోషల్ మీడియా అధ్యక్షుడు ఎస్‌కే బసీం పాషాలు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

# లీడర్ల బల ప్రదర్శన

**- రెండుగా చీలిన ములకలపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ**

**- పోటాపోటీగా తుమ్మల,పొంగులేటి వర్గియుల జనసమీకరణ**

**- అయోమయంలో కార్యకర్తలు**

**- ఒంటరైన మెచ్చా**



*ములకలపల్లి జనవరి 2, ప్రభాతవార్త :*

మండల బీఆర్ఎస్ లో ఇన్నాళ్లు దాగుడు మూతలు ఆడిన నాయకుల బాగోతం ఎట్టకేలకు తేటతెల్లం అయింది. ఇన్నాళ్లు ములకలపల్లి మండలంలోని బిఆర్ఎస్‌లోని ప్రధాన నాయకుల్లో కొంతమంది పొంగులేటి శ్రీనివాసరెడ్డి దగ్గరకు వెళ్లితే ఆయన వర్గమని, తుమ్మల దగ్గరకు వెళ్లినప్పుడు తుమ్మల మనుషుల మని చెప్పుకొంటూ వారితేనే దోబూసులాడుకొంటూ వచ్చారు. ఈ క్రమంలో నూతన ఏడాదిని పురస్కరించుకుని ఇటు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,అటు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు లు ఒకే రోజు జనవరి ఒకటో తేదిన ఖమ్మం పట్టణంలో వేర్వేరుగా తమ వర్గియులతో ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసారు. ఇరువురు నాయకులు తమ బలాలను ప్రదర్శించుకోవడానికి ఈ సమ్మేళనాలను ఏర్పాటు చేయడంతో మండల బీఆర్ఎస్ నాయకులకు జనసమీకరణ అనివార్యమైంది. తప్పని సరి పరిస్దితిల్లో ఆ నాయకులు తమ ముసుగులను తొలగించుకోని పోటీలు పడి జనాలను సమీకరించుకున్నారు. పొంగులేటి వర్గానికి బీఆర్ఎస్ మండల నాయకులు, రైతు సమన్వమ సమితి మండల అద్యక్షుడు నాగళ్ల వెంకటేశ్వరావు,మాజీ జడ్పీటీసీ బత్తుల అంజిలు నాయకత్వం వయించగా, తుమ్మల వర్గానికి బీఆర్ఎస్ మండల అద్యక్షుడు మోరంపూడి అప్పారావు నాయకత్వం వయించినట్టు తెలిసింది. బల ప్రదర్శన ఇరుగ్రూపుల నాయకులకు ప్రేస్టేజ్ కావడంతో



నాయకులు వేర్వేరుగా పోటీపడి జనాలను తరలించేందుకు వాహనాలు స వ ం క ా వ ా ్చ ర ో ం . ఇరుగ్రూపులకు చెందిన వాహనాలు తమ నాయకులకు సంబందించిన ఫోటో స్టిక్కర్లు అంటించుకుని ఒకే సమయంలో మండల కేంద్రమైన ములకలపల్లిలో ఖమ్మం తరలేంద్దుకు సిద్దంగా ఉంచడంతో ఏ వర్గానికి చెందిన నాయకులు వాహనంలో ఎక్కాలో తెల్చుకోలేక కార్యకర్తలు ఒకింత అయిరానపడ్డట్టు తెలిసింది. తుమ్మల వర్గం నాయకులు మండలం నుండి సుమారు నలభై వాహనాలతో ఖమ్మం తరలి వెళ్ళగా, పొంగులేటి వర్గానికి చెందిన వారు సైతం అంతే వాహన శ్రేణి కాన్వాయితో తరలివెళ్ళినట్టు సమాచారం. ఇన్నాళ్లు శ్రీనన్న వర్గమని చెప్పుకున్న కొంతమంది నాయకులు చివరి నిమిషంలో తుమ్మల వర్గం వారితో కలిసి వెళ్ళడం చర్చానియామసమైంది. ఒకే పార్టీకి చెందిన నాయకులు వేర్వేరుగా జనసమీకరణ కు పోటీపడటంతో పార్టీలో ఏమిజరుగుతుంతో పాలుపోక బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు అయోమయానికి గురైయ్యారు.

**ఒంటరైన ఎమ్మెల్యే మెచ్చా :**

తుమ్మల, పొంగులేటిల పేరుతో నియోజకవర్గ బీఆర్ఎస్ రెండుగా చీలపోవడంతో అశ్వారావుపేట నియోజకవర్గ అధికారపార్టీ ఎమ్మెల్యే మెచ్చా ఒంటరయారన్న ప్రచారం జరుగుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఇతర నియోజకవర్గాల అధికార పార్టీ ఎమ్మేల్యేలు ప్రజాప్రతినిధుల్లో ఎక్కువ మంది మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్గాలుగా విడిపోయి బీఆర్ఎస్‌లో కొనసాగుతుండగా, ఎమ్మెల్యే మెచ్చా నాగేవ్వరావు మాత్రం తాను ఏ వర్గానికి చెందిన వాడిని కాదని, తాను బీఆర్ఎస్ అధ్యక్షుడు సీఎం కేసీఆర్ వర్గానికి చెందిన వాడినని చెప్పుకుంటూ పార్టీలో తటస్థంగా ఉంటూ వస్తున్నారు. ఒక్క ముులకలపల్లి మండలం నుండి కాకుండా అశ్వారావుపేట నియోజకవర్గంలోని మిగిలిన నాల్గు మండలాల నుండి కూడా అక్కడ నాయకులు తుమ్మల, పొంగులేటి వర్గాలుగా విడిపోయి పోటిపడి వారు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జనాలతో తరలి వెళ్లినట్టు తెలిసింది. ఈ క్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదిపత్యం కోసం పోటీపడుతున్న తుమ్మల, పొంగులేటి లు పార్టీ మారతారని కొన్నాళ్లలుగా విస్తృతంగా ప్రచారం జరుగుతున్న నేపద్యంలో,ఒక వేళ అదే జరిగితే ఈ రెండు గ్రూపులకు చెందిన నాయకులంతా కూడా వారి వెంట వెళితే నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే మెచ్చా వెంట మిగిలేదిఎవరన్నది ప్రశ్నర్ధకమైంది.

## సింగరేణి సంస్థను ప్రగతి బాటలో నిలుపుదాం

**-మణుగూరు ఏరియా బొగ్గు గనుల్లో పర్యటించిన ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

*మణుగూరు, (ప్రభాతవార్త), జనవరి 2:*



సింగరేణి సంస్థను ప్రగతి బాటలో నిలుపుదామని సీఎం కేసీఆర్ నేతృత్వంలో సింగరేణి ఇతర సంస్థల కంటే గొప్పగా లాభాలు సాధిస్తుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలోని పీకే ఓసీ-2, కేసీహెచ్‌పీ, ఏజెంట్ ఆఫీసు, ఏరియా వర్కు షాపు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులందరికి ఈ సంవత్సరం మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. సమిష్టి కృషితో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించి ఏరియాకు మరింత మంచి పేరు తేవాలన్నారు.



సింగరేణి ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అనేక సార్లు సీఎం కేసీఆర్ విజ్ఞప్తి చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, అబ్దుల్ రవూఫ్, కాపా శివాజీ, డీ.వీరభద్రయ్య, ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్‌బాబు, రామిడి రామిరెడ్డి, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, సోమరాజు, కత్తి రాము, సీహెచ్‌వీ రెడ్డి, కోటేశ్వరరావు, సీహెచ్ అశోక్, ఎడ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ గ్రహీత పదిరావూరికి మంత్రి పువ్వాడ ఘనసన్మానం

*అశ్వాపురం,జనవరి02,ప్రభాతవార్త.*



థాయిలాండ్‌లో ఇటీవల అంతర్జాతీయ జ్యోతిష ఫెడరేషన్ ఆధ్వర్యంలో వాస్తు జ్యోతిషంలో డాక్టరేట్ పొందిన మొండికుంటకు చెందిన పదిరావూరి శ్రీనివాసాచారిని సోమవారం ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా శాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదిరావూరి మరెన్నో అంతర్జాతీయ పురస్కారాలు గెలుపొందాలని ఆకాంక్షించారు.

## డైరెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రజాక్

*కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:*



సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్, పా) చంద్రశేఖర్‌ను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం హెడ్డాఫీస్‌లోని ఆయన ఛాంబర్‌లో డైరెక్టర్‌కు పుష్పగుచ్చాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు కూడా తెలియజేశారు.

# మైనార్టీలకు చేయూత

**స్వయం ఉపాధికి రాయితీ రుణాలు**

**జనవరి 5వరకు దరఖాస్తు ఆహ్వానం**

**జిల్లాలో 77 యూనిట్లు మంజూరు**




*కరకగూడెం,ప్రభాతవార్త:*

సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్న స్వయం ఉపాది రుణాల యూనిట్లను సర్కారు మంజూరు చేయడంతో నిరుపేద మైనార్టీ యువతలో ఆవలుచిగురిస్తున్నాయి. ఇప్పటి వరకు స్వయం ఉపాధిరుణాలు అర్హులందరికీ దక్కుతాయన్న ఆశతో ఉన్నారు. మైనార్టీ యువత ఉపాధి అవకాశాలను మెరుగు పర్చేందుకు ప్రభుత్వం రాయితీపై రుణాలు మంజూరు చేయడానికి నిర్ణయించింది. అర్హులైన ముస్లిం,క్రైస్తవులు,బౌద్ధులు,సిక్కులు,జైనులు ఈ నెల 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు. మరోవైపు ఐదేళ్లుగా మైనార్టీలకు పూర్తిస్థాయిలో రుణాలు మంజూరు చేయక పోవడంతో దరఖాస్తుదారులు నిరాశలో ఉన్నారు. గతంలో స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ఇప్పటివరకు రుణాలు మంజూరు కాలేదు. 2021లో డ్రైవర్ ఎంపవర్‌మెంట్ పథకానికి దరఖాస్తులు స్వీకరించి నప్పటికీ పూరిస్థాయిలో అమలుకు నోచుకోలేదు. ఈ నేపథ్యంలో మైనార్టీ కార్పోరేషన్ ద్వారా ప్రభుత్వం నిరుపేద యువతకు స్వయం సహాయక ఉపాధి రుణాలు మంజూరు చేయడంతో వారిలో రుణాలు అందుతాయన్న ఆశలు చిగురిస్తున్నాయి. అర్హులకు రుణాలు అందుతాయన్న ఆశతో ఎదురు చూస్తున్నారు..

**యూనిట్ మంజూరు ఇలా**

జిల్లాలో మున్సిపాలిటీలు,మండలాలకు ప్రభుత్వం 77 యూనిట్లను మంజూరు చేసింది. ఇందులో 1 కేటగిరి కింద 2 కేటగిరి కింద 77 యూనిట్లు మంజూరు చేసింది. అదే విదంగా 1వ కేటగిరి మున్సిపాలిటీలకు, 2వ కేటగిరి మండలాల వారిగ నిర్ణయించినట్లు సమాచారం. రుణాలు ఎంపిక పారదర్శకంగా వుండాలని మైనార్టీ వర్గాలు కోరుతున్నాయి.

**పథకం అమలు ఇలా**

ప్రభుత్వం మైనార్టీలకు గతంలో యూనిట్ ఆధారంగా రూ.2 లక్షలకు పైగా మూడు కేటగిరీల్లో బ్యాంకు లింకేజీ రుణాలు అందించారు. ప్రస్తుతం రెండు కేటగిరీలకు పరిమితం చేసింది. మొదటి కేటగిరీలో ఒక్కో యూనిట్ ఏర్పాటుకు రూ.లక్షలోపు రుణం మంజూరు చేస్తారు. రాయితీ 80శాతం వరకు ఉంటుంది. మిగతా 20 శాతం బ్యాంకు ద్వారా రుణం పొందుతారు. రేండో కేటగిరీలో ఒక్కో యూనిట్ ఏర్పాటుకు రూ.2 లక్షలలోపు రుణం మంజూరు చేస్తున్నారు. ప్రభుత్వం 70 శాతం రాయితీ కల్పించి 30 శాతం లోపు బ్యాంకు నుంచి రుణం అందించనున్నారు. జిల్లాలో ఆసక్తిగల మైనార్టీ యువతీ,యువకులు ఈ నెల 5వ తేదీలోపు అన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. 21నుంచి 55 సంవత్సరాల మద్య వయస్సు ఉండి కుటుంబ ఆర్ధిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ 1.50 లోలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపుఉన్నవారు అర్హులు. దరఖాస్తుతో పాటు అధార్ కార్డు జిరాక్స్, ఆహార భద్రత కార్డు జిరాక్స్ పత్రాలను జత పరచాల్సి ఉంటుంది. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు అంగీకరించరు..

# పంచాయితీలను పట్టించుకోకపోతే గుణపాఠం తప్పదు

## ఖమ్మంలో కాంగ్రెస్ భారీ ర్యాలీ ధర్నా

ఖమ్మం, జనవరి 2, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :

దేశ అభివృద్ధికి పల్లెలే పట్టు కొమ్మలు అన్న గాంధీ స్ఫూర్తికి టీఆర్ఎస్ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసద్ సోమవారం పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్దానిక సంస్ధలపై వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా టీపీసీసీ, సీఎల్పీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టే రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వంగా గ్రామ పంచాయితీలకు 15ఆర్ధిక సంఘం ద్వారా ఇచ్చిన రూ. 35వేల కోట్లు నిధులు దొంగచాటుగా వేరే అకౌంట్లకు బదిలీ చేశారని ఆరోపించారు. అయితే ఒక ప్రధాన



ప్రతిపక్ష పార్టీగా ప్రజలు, గ్రామాల సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న ప్రరధాన సమస్యలపై చట్ట ప్రకారం దరానఆన చౌక్ వద్ద దర్నా చేస్తామంటే రాత్రికి రాత్రే కాంగ్రెస్ నాయకులను ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా గృహనిర్బంధం చేయడం దారుణమన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.... గ్రామ సీమలు అభివృద్ధి చెందితే బంగారు తెలంగాణ సాధ్యమౌతుందని, నమ్మించి కేసీఆర్ పంచాయితీ సర్పంచులను నట్టేట ముంచారని విమర్శించారు. పంచాయితీకి రావాల్సిన నిధులను రానీయకుండా పార్టీ అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో సర్పంచులు ఆత్మహత్యలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనికి డబ్బులు రాక అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు.

యావత్ తెలంగాణ సమాజం సమస్యలపై జనవరి 26 నుండి హాత్ సే హాత్ జూడో పేరుతో నిరసనలు చేపట్టనున్నామని సర్పంచులందరూ ఇస్తాము. నిరసన గళాన్ని వినిపించాలని కోరారు. వైరా నియోజకవర్గ పీసీసీ సభ్యులు వడ్డే నారాయ ణరావు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు దజ్జెల్లి వెంకన్న, అమరనేని బాబురావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రామాలయంలో ముక్కోటి ఏకదాశి పర్వదిన దృశ్యమాలిక






## టీఎస్ఎంఇఎస్ఎ న్యూఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 2, ప్రభాతవార్త :




టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు షేక్ అఫ్జల్ హసస్ ఆధ్వర్యంలో తెలంగాణ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి రజబ్‌అలీ అధ్యక్షతన సోమవారం ఖమ్మంలోని వీడియోస్ కాలనీలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కర్యాలయంలో టీఎస్ఎంఇఎస్ఎ న్యూ ఇయర్ క్యాలెండర్‌ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం మెసా ఉద్యోగులు మంత్రి పువ్వాడ జఅయ్‌కుమార్‌కి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తపెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ ఎండి హసన్‌పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ హకీమ్, అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్‌డి హబీబ్, కోశాధికారి ఎస్‌డి రహీమ్‌జాని పాషా, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జీఎం జక్కం రమేష్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని కేక్ కట్ చేశారు. కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో కొత్త ఉత్సాహంతో మనమందరం కలిసి కట్టుగా పనిచేసి సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనతో పాటు రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఎంవోఏఐ ఏరియా ఉపాధ్యక్షుడు బుడగం రామకృష్ణ, ఎస్‌వోటు జీఎం నారాయణరావు, ఇంచార్జి ఏరియా ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, ఇంచార్జి ఏరియా ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, ఏజెంట్ బూర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




# అన్ని రకాల వసతులతో మార్కెట్ నిర్మాణం

**-మణుగూరు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలించిన ప్రభుత్వ విప్ రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 2:*

ఎక్కడా లేని విధంగా అన్ని రకాల వసతులతో సువిశాలమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలించారు. పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు రూ.4.50 కోట్ల అంచనా వ్యయంతో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అడపా అప్పారావు, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ఎన్ఎన్‌రాజు, ప్రభుదాసు, తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 9న ఐటీఐలో అప్రెంటీస్ మేళా

**-మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 2:*



ఈ నెల 9న మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఐటీఐ పూర్తి చేసిన వారి కోసం అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్, మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. ఆయన సోమవారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐ తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ అప్రెంటీస్ మేళాలో పాల్గొను అభ్యర్థులు అప్రెంటీస్ పోర్టల్ నందు తమ పేరు నమోదు చేసుకుని నకల్ కాపీని, బయోడేటా ఫారమ్, సంబంధిత విద్యా అర్హత దృవీకరణ జిరాక్స్‌లు జత చేసి హాజరుకావాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల ప్రిన్సిపాల్స్, పరిశ్రమల యాజమాన్యాలు తమ పరిధిలోని అప్రెంటీస్ ఖాళీల వివరాలతో ఈ నెల 9న ఉదయం 10 గంటలకు మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో హాజరు కావాలన్నారు. అప్రెంటీస్ మేళాకు ఐటీఐ పాసైన అన్ని ట్రేడుల విద్యార్థులు హాజరు కావచ్చు అన్నారు. ఈ అవకాశం ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని వారందురూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 2:*




మణుగూరు మండల కేంద్రంలోని జడ్పీ కో-ఎడ్యూకేషన్ హై స్కూల్ నందు సోమవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎస్కే మీరా హుస్సేన్, కార్యదర్శి కారం సీతారామయ్య, వెంకన్న, విజయలక్ష్మి, రాజ్‌కుమార్, రాంబాబు, నర్సింహారావు, స్వామి, స్వరూపారాణి, బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సెమి స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి

**-ఇఫ్టూ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ రేగాకు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 2:*

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతన పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం 22 నెంబర్ జీవో గెజిట్ చేయాలని, బెల్టు క్లీనింగ్ కాంట్రాక్టు కార్మికులను సెమిస్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ విప్ రేగాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాసర్‌పాషా, మందాడి నాగరాజు, లింగయ్య, వెంకటేశ్వర్లు, సంజీవ్, కృష్ణ, నర్సింహారావు, లక్ష్మీనారాయణ, వీరయ్య, నర్సయ్య, మధు, పిచ్చయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## రేగా విష్ణు ట్రస్ట్ ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 2:*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సోమవారం మణుగూరు పట్టణం శేషగిరినగర్‌కు చెందిన తాటికొండ సతీష్ ఇటీవల మృతి చెందడంతో రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, తుంగల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు వృధాకాకుండా తాత్కాలిక గోడ నిర్మాణం

*అశ్వాపురం,జనవరి02,ప్రభాతవార్త.*



మండలంలోని అతిపెద్ద సాగునీటి వనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు ఆయకట్టు కింద రబీసాగుకు చదలవాడ,కుందారం కాలువలకు నీటిని విడుదల చేయనున్న నేపథ్యంలో సోమవారం మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి బేరుకట్ట నుండి రామచంద్రాపురం కాలువకు నీరు వెళ్ళకుండా తాత్కాలిక గోడను నిర్మింపజేశారు.యాసంగిలో చదలవాడ,కుందారం కాలువల కింద రెండువేల ఎకరాలలో రైతులు వరి సాగు చేయనున్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

సుజాతనగర్, జనవరి 2 - ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు ఎలాంటి విలువ ఇవ్వడం లేదని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు మండిపడ్డారు. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం విడుదల చేసిన ప్రజాప్రతినిధుల నిధులను పక్కదారి పట్టిస్తూ గ్రామాభివృద్ధిని తిరోగమనం పట్టిస్తున్న విషయంపై పలు విమర్శలు వినిపిస్తున్న నేపద్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ హైదరాబాద్‌లో టీపీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేసేందుకు పిలుపునిచ్చిన నేపద్యంలో ధర్నాకు బయల్దేరిన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి నిర్బంధించారు. అరెస్టు అయిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్, ఆబీద్, మడిపల్లి శ్రీనివాస్‌లు ఉన్నారు.,

## బీఆర్ఎస్‌లో చేరిన 100 కుటుంబాలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 2:*

మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామానికి చెందిన సీపీఎం, సీపీఐలతోపాటు ఇతర పార్టీలకు చెందిన సుమారు 100 కుటుంబాలు ఆదివారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయన అందరికి గులాబి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, ఆర్.వెంకటరెడ్డి, కాయం తిరుపతమ్మ, అడపా వెంకటేశ్వర్లు, పప్పు ప్రసాద్, గువ్వ రాంబాబు, దామళ్ల దయాకర్, వేల్పుల సురేష్, రమేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య జన్మదిన వేడుకలు

*మణుగూరు రూరల్,జనవరి 02 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,భద్రాచలం శాసన సభ్యులు పొదెం వీరయ్య జన్మదిన వేడుకలను సోమవారం మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి పొందె వీరయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కల్మషంలేని ప్రజా నాయకుడు,అంచలంచెలుగా ఎదిగిన గొప్ప వ్యక్తి,మచ్చలేని ప్రజా సేవకుడు పొదెం వీరయ్య అన్నారు. నిండు నూరేళ్లు ఆరోగ్య ఆనందాలతో వర్ధిల్లాలన్నారు. ముక్కెర లక్ష్మణ్,రవి,సతీష్ రాజ,ఎండీ షరీఫ్, సాంబశివరావు, నూరుద్దీన్,పాపారావు,కిషన్ నాయక్ పాల్గొన్నారు.



# భగవన్నామస్మరణతో మారుమోగిన క్యాంపు కార్యాలయం

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, హరిసింగ్‌నాయక్ దంపతులు ఆదివారం రాత్రి అయ్యప్ప పడిపూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తన క్యాంపు కార్యాలయ ఆవరణలో నిర్వహించడంతో భగవన్నామస్మరణతో మారుమోగింది. ముందుగా హనుమాన్ ఛాలీషా పారాయణ చేపట్టఆ, అనంతరం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం చేపట్టారు. పచ్చని పూలు, తోరణాలతో క్యాంపు కార్యాలయ ఆవరణ మొత్తాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన



పడిపూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాలధారణ భక్తులు హాజరై పూలజు చేశారు. ఉప్పొంగిన భక్తి భావతంతో, భగవన్నామస్మరణతో క్యాంపు కార్యాలయం, పరిసరాలు భగవంతుని కీర్తనలతో మారుగ



మోగాయి. పండితులు అయ్యప్ప స్వాముల వద్ద నుంచి ఎమ్మెల్యే దంపతులు హరిప్రియ, హరిసింగ్‌నాయక్‌లు కుటుంబ సమేతంగా పాల్గొని ఆశీర్వాదాలు తీసుకున్నారు.

## విద్యార్థులకు ప్లేట్ల వితరణ



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు రెండోవార్డులో గల ప్రభుత్వ పాఠశాలలో ఇల్లెందు మహిళా జర్నలిస్టు జహరాబీ సోమవారం విద్యార్థులకు ప్లేట్లు, రాతపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. తన తాత, అమ్మమ్మ సయ్యద్ బాబు, సయ్యద్ మహబూబ్‌బీల జ్ఞాపకార్థంగా పేట్లను వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి, ప్రధానోపాధ్యాయుడి చేతుల మీదుగా అందజేశారు. మహబూబ్‌బీ 60 ఏళ్ల క్రితం పాఠశాలలో స్వీపర్‌గా పనిచేశారని, వారి జ్ఞాపకార్థం విద్యార్థులకు అందజేయడం తనకు ఎంతో సంతోషంగా ఉంద న్నారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొండ ప్రసాద్, హుస్సేన్‌బీ, జర్నలిస్టులు మధుబాబు, చారి, బత్తుల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులు సేవా కార్యక్రమాల్లో ముందుండాలి



ఇల్లెందు, ప్రభాతవార్త :

న్యాయవాదులు సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఇల్లెందు జూనియర్ సివిల్ జడ్జి జనమంచి ముకేష్ అన్నారు. ఇల్లెందు పట్టణ సీనియర్ నోటరీ, ఫ్రీ లీల్ ఎయిడ్ న్యాయవాది దంతాల ఆనంద్ ఆధ్వర్యంలో రూపొందించిన న్యాయవాదుల టెలిఫోన్ డైరెక్టరీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు కక్షిదారులకు త్వరితతిన సేవ చేయడమే కాకుండా, పలు సేవా కార్యక్రమాలలో ముందుండాలని అన్నారు. టెలిఫోన్ డైరెక్టరీని న్యాయవాదులకు, కక్షిదారులకు, పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. ఆనంద్ గత 8 ఏళ్లుగా టెలిఫోన్ డైరెక్టరీని తయారీ చేయించి అందజేయడం అభినందనీయమన్నారు. మిగతా న్యాయవాదులు కూడా స్ఫూర్తితో పలు కార్యక్రమాలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ద్వితీయశ్రేణి మెజిస్ట్రేట్ టి.ఇందిర, బార్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు మహేష్, సుధాకర్, మల్లికార్జున్, కేశవరావు, ప్రభాకర్, బాలకృష్ణ, వెంకటనర్సయ్య, సత్యనారాయణ, నారాయణ, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

ఇల్లెందు, ప్రభాతవార్త :

ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇల్లెందు మండలం అశోక్‌నగర్ గ్రామ సమీపంలో జరిగింది. ఇల్లెందు మండలం ముత్తారపుకట్ట గ్రామానికి చెందిన మెస్సు బిక్షపతి (33) తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అదుపుతప్పి కిందపడిపోయి తీవ్రగాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలించే లోపే ఆయన మృతి చెందినట్లు తెలిసింది.

## ఉద్యోగోన్నతి ఉత్తర్వులు అందజేసిన జీఎం



ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి ఇల్లెందు ఏరియాలో పనిచేస్తున్న ఎన్‌సీడబ్ల్యుఏ ఉద్యోగులకు అర్హత కలిగిన వారికి సర్వీస్ లింకుడు ప్రమోషన్స్-17, సర్వీస్ లింక్డ్ ఇంక్రిమెంట్-1ను సోమవారం ఏరియా జీఎం ఎం.షాలేమురాజు తన కార్యాలయంలో ఉత్తర్వులు అందజేశారు. మొత్తం 18 మంది ఉద్యోగులు అర్హులున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం సర్వీస్ లింకుడు ప్రమోషన్స్, సర్వీస్ లింక్డ్ ఇంక్రిమెంట్లు అందజేస్తున్నామని, అందులో భాగంగా ఉత్తర్వులు అందజేశామని తెలిపారు. వారికి రావాల్సిన ప్రయోజనాలను జనవరి నెల వేతనంతో అందుతాయని తెలిపారు. ఉద్యోగులు అంకితభావంతో పని చేయాలని, తమ విధుల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలని, రక్షణను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని తెలిపారు. ఉద్యోగోన్నతి పొందిన వారిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎంటీ పర్సనల్ సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో సింగరేణి పాఠశాలకు బహుమతి



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు మున్సిపాలిటీ నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షన్-2023లో భాగంగా ఇల్లెందు ఏరియాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు పాల్గొన్నాయి. అందులో సింగరేణి ఉన్నత పాఠశాల అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ద్వితీయ బహుమతి కింద రూ.5 వేల నగదు అందుకుంది. వారిని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు అభినందించారు. అలాగే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఈ మధ్య కాలంలో నిర్వహించినటువంటి ద్వితీయ సోఫాన్ టెస్టింగ్ క్యాంపు నందు ఆరుగురు అభ్యర్థులకు గాను సింగరేణి పాఠశాల విద్యార్థులు ఆరుగురు ఎంపికయ్యారు. వారిని కూడా జీఎం అభినందించారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సంఘాల సుధాకర్, బొద్దుల శ్రీనివాసరావు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన సులానగర్ యూత్

టేకులపల్లి, ప్రభాతవార్త:

బానోత్ హరిప్రియ ,మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్‌ను మండలంలోని సులానగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకులు స్థానిక ఉప సర్పంచ్ ఉండేటి బసవయ్య ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు క్యాంపు కార్యాలయంలో కలసి బోకేలను అందజేసి శాలువతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బోడ రమేష్‌నాయక్, కుమ్మరి కిరణ్, ఉండేటి ఇరిమియా, సురేష్, కొప్పుల సురేష్, పృధ్వీ, కుమ్మరి చౌదరి, రవి, జంగం ఎలేషా పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

## ఘనంగా డిసిసి అధ్యక్షుల జన్మదిన వేడుకలు



టేకులపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో భద్రాచలం ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు పోదేం వీరయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య దేవానాయక్, కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ భూక్య చంద్రకళ, మహిళ మండల అధ్యక్షురాలు ఆకారపు స్వప్న, డి.నవీన్‌కుమార్, యూత్ కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ వైస్ ప్రసిడెంట్, మాజీ సర్పంచ్ వీసం శ్రీనివాసరావు, ఇస్లావత్ రెడ్యానాయక్, ఈసం ప్రసాద్, భూక్య రవీందర్‌సింగ్, భూక్య బన్సిలాల్, బానోత్ సరిలాల్, ధర్మ పాల్గొన్నారు.

## సంతాప బహిరంగ సభను జయప్రదం చేయండి



టేకులపల్లి, ప్రభాతవార్త:

ఇటీవల పాముకాటుతో మృతి చెందిన సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసి పెనక వెంకన్న సంతాప బహిరంగ సభను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. ఈ సదర్భంగా బహిరంగసభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ నెల 16న గూడురు సెంటర్‌లో జరుగు సంతాప బహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు ఎట్టి నరసింహరావు, గుగులోత్ రాంచందర్, కీసర వెంకన్న, డేగటి లాలు, బానోత్ దళ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలి



టేకులపల్లి, ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులు సంక్రాంతి సెలవులలో చేపట్టి మూడు విడతలుగా రావాల్సిన డీఏలను వెంటనే మంజూరు చేయాలని టీపీ టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం మండల అధ్యక్షులు వాసం భాస్కరరావు అధ్యక్షతన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ ఆవిష్కరించారు. ఆనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులకు గత నాలుగు సంవత్సరాలుగా బదిలీలు, 8 సంవత్సరాలుగా పదోన్నతులు లేక అన్ని విధాలుగా ఇబ్బం దులు పడుతూ నష్టపోతున్నారని, ముంపు మండలాలలో పనిచేసిన ఉపాధ్యాయులకు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఒక నెల జీతం మొత్తాన్ని ఒకే సారి కాకుండా వాయిదాల రూపంలో తిరిగి రికవరీ చేయాలని, ఐడిడీఏ భద్రాచలం పరిధిలో పనిచేస్తూ ఇన్ సర్వీస్ బీఈడీ కొరకు ఎన్‌ఓసీకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటనే ఎన్వోసీ ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని లేనిచో టిటిటిఎఫ్ ఉద్యమిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అడిట్ కమిటి కన్వీనర్ ఏ రామూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఎం.రమణ, మండల కమిటీ సభ్యులు పి.నాగేశ్వరావు, ఎం.మోహన్‌రావు, జి.నందా, పి.వెంకటేశ్వర్లు, ఎం.వెంకటరామయ్య, భరత్, శ్రీనివాస్, మంగీలాల్, సత్యనారాయణ, సురేష్, పర్వీన్, తిరుపతి, పారిజాతం తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా ముక్కోటి ఏకాదశి పూజలు

## -పలుదేవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనాలు-ఆలయాలకు ముక్కోటి శోభ

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని పలు దేవాలయాల్లో సోమవారం వైకుంఠ ఏకాదశి శోభ సంతరించుకుంది. దీంతో ఆలయాల్లో భక్తులు తెల్లవారుజామునుండి విరివిగా పాల్గొనడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, రామాలయంలో భక్తులు స్వామివార్లను ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకున్నారు. ఈ క్రమంలో పురోహితులు స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు జరిపారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో తెల్లవారుజామున స్వామివారికి



పల్లకీ సేవ జరిపారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. అదే విధంగా దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక భజన కీర్తనలు పాడి స్వామివారి సేవలో నిమగ్నమయ్యారు. కాగా పలువురు దర్శించుకొని పూజా కార్యక్రమాలు జరిపి తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం మహిళలు వాసవి దేవాలయంలో భగవద్గీత చదివారు. ఇదిలా ఉండగా మండల పరిధిలోని నారాయణపురం



కోదండ రామ, సత్యనారాయణ స్వామి దేవాలయంలో నిర్వహించిన వైకుంఠ ఏకాదశి పూజల్లో స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, నాయకులు మోహన్‌రెడ్డి, వెంకటేశ్వరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బోధన మెళుకువల్లో మార్పులు రావాలి:ఎంఇఓ

**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:**
ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్థలో విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించాలంటే బోధన మెళుకువలలో మార్పులు రావల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల విద్యాశాఖ అధికారి పి



కృష్ణయ్య సూచించారు. తొలిమెట్టు కార్యక్రమ నిర్వహణలో భాగంగా పాఠశాల సముదాయాల



స్థాయిలో సోమవారం మూడు కాంప్లెక్స్‌ల పరిధిలో టిఎల్ఎం మేళా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అచ్యుతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అశ్వారావుపేట బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల కాంప్లెక్స్‌ల స్థాయిలో నిర్వహించిన ఈ బోధన అభ్యసన సామగ్రి ప్రదర్శన పలువురిని అలరింపచేసింది. ఉపాధ్యాయులు బోధనకు ఉపయోగ పడే పరికరాలను ప్రత్యక్ష, పరోక్ష బోధన పద్ధతికి అనుకూలంగా ఉండే విధంగా దీనితో పాటు బహుళ తరగతుల బోధన వంటి



కృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ పుల్లయ్య, సిహెచ్ వెంకయ్య, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండల స్థాయి టిఎల్ఎం మేళా విజయవంతం చేయాలి

**దమ్మపేట, జనవరి 2 ప్రభాతవార్త:**
నేడు నిర్వహించనున్న దమ్మపేట మండల స్థాయి టిఎల్ఎం మేళాను విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి కీసరి లక్ష్మి పేర్కొన్నారు. సోమవారం టిఎల్ఎం మేళాకు సంబంధించిన సన్నాహక సభను నోడల్ అధికారి పి జగపతయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు తయారు చేసిన టిఎల్ఎంను ప్రదర్శించడం జరుగుతుందని



అన్నారు. ఉపాధ్యాయులు నిర్ణీత సమయంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అదే విధంగా నోడల్ అధికారి ఆర్‌పిలకు, కాంప్లెక్స్‌ల సిఆర్‌పిలకు, అసిస్టెంట్ సెక్రటరీలకు పలు సూచనలు చేశారు. అతిథులకు, ఉపాధ్యాయులకు ఎటువంటి



ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె మస్తాన్, అలీ, కుర్సం రామారవు, ఆర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ దమ్మపేటకు అరుదైన సత్కారం

**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :**
మండల పరిదిలోని ప్రసిద్ధ స్వయంభూ దేవాలయం గొర్రెగుట్ట లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శన పూజలు వైభవంగా నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ దమ్మపేట చైర్మన్ సికె నాగార్జున ఏర్పాటు చేసిన పాత్రికేయుల బృందాన్ని మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త అడపా రామకృష్ణ, అర్చకులు విజయసారధి వేదమంత్రోచ్చరణతో పాత్రికేయ బృందాన్ని లక్ష్మీనరసింహా స్వామి సన్నిధిలో శాలువాలతో సత్కరించారు. ఉదయం 5 గంటలనుండే స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అర్చనలు గావించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఉత్తరద్వార దర్శనాన్ని కనులారా తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త అడపా రామకృష్ణ, మాట్లాడుతూ స్వయంభూగా వెలసిన ఈ స్వామి విశిష్టమైన పర్వదినాల రాత్రి సమయాలలో తనకు స్వప్నంలో కనిపిస్తారని, అప్పుడు స్వామి ఏదైతే ఆదేశిస్తారో మరుసటి రోజు అట్టి సంకల్పాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు. దానిలో బాగంగానే ఆలయ అభివృద్ధిలో స్థానిక ప్రెస్‌క్లబ్ విలేకరుల ప్రోత్సాహం ఉన్నందునే ఈ ఆలయ విశిష్టత పలువురికి చేరిందని భావిస్తూ సత్కారాన్ని చేయడం జరిగిందన్నారు. సత్కారం పొందిన వారిలో ప్రెస్‌క్లబ్ కోశాధికారి, జిల్లా



ఉపాధ్యక్షులు గంగాధర శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు వినోద్, కేశవరావు, రాజేష్, రాము, కోనేటి గోపాల్ ఉన్నారు. కార్యక్రమంలో కూచిపూడి రామచంద్రయ్య, ధనేకుల కృష్టారావు, రావు రఘు, కోండ్రు మురళి ,సత్యనారాయణ, ఓబుల సత్యం,యలమంచిలి రమణ ఉన్నారు.




## చిన్నారులకు ఫిజియోథెరపీ



**అశ్వారావుపేట టౌన్, జనవరి 2 ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల మండల విద్యావనరుల కేంద్ర ఆవరణలో గల భవిత కార్యాలయంలో సోమవారం ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించడం జరిగింది. ఫిజియోథెరపిస్ట్ కిషోర ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల ఆవాసాల పరిధిలో గల ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియోథెరపీ చికిత్సలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ నిర్వహించి శిబిరంలో చేసిన అంశాలను ఇంటి వద్ద సాధన చేయాలని తద్వారా మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌టి రామారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దమ్మపేటలో ముక్కోటి ఏకాదశి పూజలు



**దమ్మపేట, జనవరి 02 ప్రభాతవార్త**
దమ్మపేట మండల వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి పూజలు సోమవారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ క్రమంలో దమ్మపేటలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా తెల్లవారుజామున ఉత్తర ద్వార దర్శనం నిర్వహించారు. అదే విధంగా స్థానిక గాయత్రీ ఆశ్రమంలో, శిరిడిసాయిబాబ దేవాలయంలో ఏకాదశి పురస్కరించుకొని ప్రతే ్యక పూజా కార్యక్రమాలు జరిపారు. భక్తులు విరివిగా పాల్గొని ఉత్తర ద్వారం నుండి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి వెంకట రామారావు, పసుమర్తి విరేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## అధునాతన వైద్య సేవలు అందించాలి

**దమ్మపేట రూరల్ ,జనవరి 2 ప్రభాతవార్త :**



ప్రైవేట్ వైద్యశాలలో అధునాతన పరిక్షల ద్వారా మెరుగైన సేవలు అందించాలని శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఓ ప్రైవేట్ వైద్యశాలను ప్రారంభించి డాక్టర్ శ్రీకాంత్ చేత ప్రత్యేక పరిక్షలు చేయించారు. నిర్వాహకులు ఆర్‌యంపి టి. రవికుమార్ కు పలు సూచనలు చేశారు. గిరిజన ప్రాంతాల నుండి అనేకమంది మెరుగైన వైద్యం కోసం తరచుగా వస్తుంటారని వారికి సరైన మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ముందుగా రోగనిర్ధారణ ,లక్షణాలు వంటి ప్రాధమిక పర్యవేక్షణ అనంతరమే వైద్యం అందిస్తే రోగులకు అనవసరపు ఖర్చులు తగ్గించినవారవుతారన్నారు. అత్యవసర సమయాలలో తప్ప ఇతర పట్టణాలకు రోగులను హుటాహుటిన పంపించి భయభ్రాంతులకు గురి చేసే వారికి చెక్‌పెట్టే విదంగా నిర్వహణ ఉండాలని, అందరినీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు, జారే ఆదినారాయణ, చిన్నశెట్టి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.




## పోలీసుల అదుపులో కాంగ్రెస్ నేతలు

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 2

సింగరేణి మండలానికి చెందిన కాంగ్రెస్ నేతలను సోమవారం ముందస్తుగా కారేపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు హైదరాబాద్ ఇందిరాపార్కులో దర్నా కార్యక్రమానికి బయల్దేరుతున్న క్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, టిపిసిసి సభ్యులు దారావత్ భద్రునాయక్, సొసైటీ డైరక్టర్ బానోతు హీరాలాల్, సీనియర్ నాయకులు సురేందర్ మణియార్, కారేపల్లిపట్టణ అధ్యక్షులు పోలగాని శ్రీను,మండల ఎస్టీసెల్ నాయులు భీముడు, గడ్డం వెంకటేశ్వర్లు, పాషా, జైత్రాం, కేలోతు శ్రీను, భూక్యా బాలును అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా



పగడాల మంజుల మాట్లాడుతూ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన 35వేల కోట్ల నిధులను రాష్ట్రం వేరే ఖాతాలోకి బదిలీ చేసిందన్నారు గ్రామాల్లో అభివృద్ధి నిధులులేక చేపట్టిన పనులకు నిధులు విడుదల కాక సర్పంచ్‌లు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో చెరగని ముద్ర వేసుకున్న కెసిఆర్: మదన్‌లాల్

వైరా, ,ప్రభాతవార్త:

భారతదేశంలో పలు రాష్ట్రాల ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ వైపు చూస్తున్నారని వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం మదన్‌లాల్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు పలు రాష్ట్రాల ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ వైపు చూస్తూ ఆయనతో మాట్లాడుతున్నారని, త్వరలోనే పలు రాష్ట్రాల్లో బిఆర్ఎస్ పార్టీలోకి పెద్ద ఎత్తున వలసలు ప్రారంభమవుతాయని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దేశ భవిష్యత్తు కోసం రైతన్నల అభివృద్ధి కోసం, బడుగు, బలహీన వార్గల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ అభివృద్ధిపై ఢిల్లీలో కేంద్ర కార్యాలయం ప్రారంభించడం జరిగిందని అన్నారు. దేశ రాజకీయాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ సరికొతనత ఒరవడికను ఏర్పాటు చేయనున్నారని అనాననరు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, మేదరమెట్ల శ్రీనివాసరావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, కిలారు కిరణ్, పారుపల్లి నాగం, ఏలూరి నర్సింహారావు, పాముల



వెంకటేశ్వర్లు, ముదిగొండ పుల్లయ్య, దొంతెబోయిన గోపి, గుజ్జర్లపూడి దేవరాజు, ఏదునూతల బుచ్చిరామారావు, రంగా సత్యనారాయణ, సాదం సాయి, మదుపల్లి క్రిష్ణ,వల్లెపు రాము, తోటకూర వీరబాబు, బత్తుల వెంకటేష్, పవన్, ఓంకార్, నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి వేడుకలు



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 2

కారేపల్లి సంత ప్రాంగణంలోగల శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా సోమవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు చేసారు. శ్రీగణపతి, ఆంజనేయ, దత్తాత్రేయ సహిత సద్గురు సాయినాథ్ స్వామికి పంచామృతాభిషేకాలు, సహస్ర నామార్చానాది కార్యక్రమాలు ఆలయ పూజారులు శ్రీనివాస్,శ్రీనివాసమూర్తిలు నిర్వహించారు. ముక్కోటి సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, కుటుంబసభ్యులు ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, దేవాదాయశాఖ సిబ్బంది గణితి నారాయణలు వారి స్వామివారి శేష వస్త్రాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాంకిషోర్‌నాయక్, గుగులోతు హారు, తొగర శ్రీను పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ప్రభుత్వ వైద్యులు

వైరా, జనవరి02,ప్రభాతవార్త:




వైరా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులుగా విధులు నిర్వహిస్తూ డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుచరిత బదిలీపై వెళ్లారు. నూతన వైద్యులుగా సోమవారం డాక్టర్ నాగరాజు, డాక్టర్ ఉదయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు వైరాలో విధులు నిర్వహించిన డాక్టర్ నాగరాజు హైదరాబాద్‌కు, డాక్టర్ సుచరిత మిర్యాలగూడెం సమీపంలోని వేంపల్లికి బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బాలక్రిష్ణ, డాక్టర్ ఉదయలక్ష్మి మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందిస్తూ ఉంటామని, ప్రజలు ఎలాంటి సమసనయలు వచ్చినా నేరుగా వైద్యులను సంప్రదించాలని అన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి ఆర్థిక సహాయం



వైరా, జనవరి02,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి సతీమణి పెరుమాళ్ళ పద్మావతి పుట్టినరోజు సందర్భంగా రూ.5వేలను ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థి దీవెల గణేష్ భరద్వాజ్‌కు లయన్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా భూమాత క్రిష్ణమూరినత, పద్మావతి దంపతులు అందించారు. వాసవి కళ్యాణ మండపంలో జరిగిన ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు, వుంద్రు శ్యామ్‌బాబు, కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి మధు, వనమా విశ్వేశ్వరరావు, మణికుమార్ దంపతులు, నూకల శ్రీనివాసరావు, ప్రసాదరావు, మిట్టపల్లి సత్యంబాబు, పెనుగొండ ఉపేందర్, బుచ్చిరామారావు, గజ్జల కృష్ణమూర్తి, రాంబాబు పాల్గొన్నారు.

## చైర్మన్ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్‌ను కలిసిన కమీషనర్

వైరా, జనవరి02,ప్రభాతవార్త:

వైరా మున్సిపాల్ ఇంచార్జి కమీషనర్ అనిత సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి 2023 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

## సర్పంచ్‌లను గృహ నిర్భంధం ప్రజాస్వామ్యం గొంతు నొక్కడమే



వైరా, జనవరి02,ప్రభాతవార్త:

హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద సర్పంచ్‌ల సమస్యలపై తలపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించి గృహ నిర్భందాలు చేయడం ప్రజాస్వామ్యం గొంతు నొక్కడమేనని కాంగ్రెస్ నాయకుడు మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. వైరాలో సోమవారం ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాందాస్‌నాయక్ మాట్లాడుతూ గ్రామాలకే పట్టుకొమ్మలైన గ్రామ సర్పంచ్‌ల పట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరిని అవలంబిస్తూ నిధులను ఇవ్వకుండా పక్కమార్గాలలో మరలించడం బాధాకరమని, సమస్యల కోసం ధర్నా ఏర్పాటు చేసుకున్న సర్పంచ్‌లను గృహ నిర్భందం చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకటనర్సి రెడినడ, పాలేటి నర్సింహారావు, యడ్లపల్లి వీరయ్య, పొదిలి హరినాథ్, పమ్మి అశోక్, గంగారావు, పల్లపు కొండలరావు, ఏదునూరి శ్రీను, తోటకూర గోపి, పువ్వాళ్ళ రాము, రంగారావు పాల్గొన్నారు.

## కాశీ సమారాధన పూజలు

వైరా, జనవరి02,ప్రభాతవార్త:



5వ వార్డులో నివాసం ఉంటున్న వజినేపల్లి చక్రవర్తి, శశికళ దంపతుల ఆధ్వర్యంలో సోమవారం వారి నివాసం వదనద కాశీ సమారాధన పూజా ఘనంగా నిర్వహించారు. పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ కాశీ సమారాధన సందర్భంగా ప్రత్యేక పూజలు చక్రవర్తి, శశికళ దంపతులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లవేళలా అందరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండేవిధంగా చూడాలని మదన్‌లాల్ కోరారు. అనంతరం చక్రవర్తి, శశికళ దంపతులు 33 సంవత్సరాల పెళ్లి అయిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు షష్టిపూర్తి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్‌తో పాటు పలువురు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వర్తక సంఘం నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా వైస్ ఎంపిపి జన్మదిన వేడుకలు



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 2

మండల బిఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం సింగరేణి వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, అజ్మీర వీరన్న, తోటకూరి పిచ్చయ్య, మాలోతు కిషోర్ ఆధ్వర్యంలో నేతలు కేక్‌కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు నేతలు రావూరికి శుభాకాంక్షలు తెలుపుతూ మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, అడపా పుల్లారావు, మండల బిసి సెల్ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, సొసైటీ వైస్‌చైర్మన్ దారావత్ మంగీలాల్, ఎ ఓడి హనీఫ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మజీద్‌పాషా, వాంకుడోతు నరేష్, మర్సకట్ల రోశయ్య, పుట్టా నాగేశ్వరరావు, మౌలాలి, జర ్ల దోని, సర్పంచ్‌లు అజ్మీర నాగేశ్వరరావు, బానోతు కుమార్, కురసం సత్యనారాయణ, మాలోతు రాంజీ, మొగిలి ఆదినారాయణ,సీతారాంపురం ఎంపిటిసి రమేష్, వాంకుడోతు సక్రు, బానోతు వీరన్న (చక్రం), బానోతుకోటి, దుబ్బతండా మాజీ సర్పంచ్ ఆంగోతు మత్రునాయక్, గుగులోతు హారు, ఆఫీస్ ఇంచార్జి శ్రీను పాల్గొన్నారు.

## మండల వైద్యాధికారిగా భూక్యా సురేష్

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 2




సింగరేణి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం మండల అధికారిగా భూక్యా సురేష్, మెడికల్ ఆఫీసర్‌గా శ్రేష్టలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండల వైద్యాదికారిగా పనిచేసిన యాసా హస్వంతరావు గార్లకు బదిలీ కాగా మాదారం పల్లె దవాఖానాలో పనిచేసిన సురేష్ ఉద్యోగోన్నతిపై మండల వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా మండల మెడికల్ ఆఫీసర్‌గా శ్రేష్ట సిహెచ్ఓ భద్రయ్య సమక్షంలో విధులు చేపట్టారు.

# సమస్త మానవాళితో సహా జీవరాశుల మనుగడకు మొక్కలు, చెట్లే ఆధారం

**- ప్రకృతి హరితదీక్ష 97వ రోజు..**

*కల్లూరు, జనవరి 2, (ప్రభాతవార్త)*

పర్యావరణాన్ని మనం రక్షిస్తే.. పర్యావరణం మనల్ని రక్షిస్తుందని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య తెలిపారు. వెంకట పుల్లయ్య ప్రకృతి హరితదీక్షలో భాగంగా 97వ రోజు సోమవారం ఉదయం కల్లూరు మండల పరిధిలోని కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ కాలనీలోగల శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో కంపెనీ సివిల్ మేనేజర్ రఘునాథబాబు జెఇ (ఆటో మొబైల్స్) అప్పారావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి సమక్షంలో ఒక కదంబ మొక్కను నాటారు. ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ



పర్యావరణాన్ని తన వంతు బాధ్యతగా ప్రతిరోజు కనీసం ఒక మొక్కను నాటాలనే సంకల్పంతో ప్రకృతి హరిత దీక్ష తీసుకుని మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట పుల్లయ్య, కుటుంబ సభ్యులు విజయలక్ష్మి, శ్రీలక్ష్మి, శ్రీ రఘురామ్, తేజ, కంపెనీ సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తొలుత కుటుంబ సభ్యులతో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకుని, వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మొక్కలు నాటి ఒక సంవత్సరం పాటు పెంచితే, అవి చెట్లుగా వాటి జీవిత కాలం ఆక్సిజన్, ఆవాసాలు, ఆహారం, వర్షాలు కురవడం, వాతావరణంలో కాలుష్యం తగ్గించి స్వచ్ఛమైన గాలిని అందించి, మానవునిపాటో పాటు అన్ని జీవరాశులకు అనువైన వాతావరణం ఏర్పడి వాటి మనుగడ కాపాడబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజు, పెండ్లి రోజు లేదా ప్రత్యేకమైన రోజుల్లో మొక్కలు నాటాలని కోరారు.




## స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సండ్ర దంపతులు

*సత్తుపల్లి, జనవరి 02, (ప్రభాతవార్త)*



ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆయన సతీమణి మహాలక్ష్మీలు ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిచ్చిన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మె ల్యే దంపతులు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆ భగవంతునిడి వేడుకున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది ఉత్తర ద్వార దర్శనానికి రావడం ఆనవాయితీగా జరుగుతుందని అన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిపి

*కల్లూరు, జనవరి 2, (ప్రభాతవార్త)*

కల్లూరు మండల పరిధిలోని యజ్ఞనారాయణపురం గ్రామంలో సోమవారం ప్రాథమికోన్నత పాఠశాలను కల్లూరు ఎంపిపి బీరవల్లి రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల హెచ్ఎం విధులలో లేకపోవడం గమనార్హం. ప్రధానోపాధ్యాయులకు చరవాణి ద్వారా ఎంపిపి వివరణ తీసుకోగా అతను సమాధానం ఇస్తూ నేను విధులలో లేను. సెలవులో ఉన్నానని బదులివ్వడం జరిగిందని ఎంపిపి తెలిపారు. ఈ ప్రధానోపాధ్యాయుడిపై ఆ గ్రామ సర్పంచ్ అతను విధులకు సరిగా హాజరు కావడం లేదని మొన్న జరిగిన సర్వసభ్య సమావేశంలో సభావేదిక సాక్షిగా సర్పంచ్ హెచ్ఎంపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి దామోదర ప్రసాద్‌కి కూడా వివరించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ విషయంపై పూర్వాపరాలు పరిశీలించి అతనిపై చర్యలు తప్పకుండా తీసుకుంటామని ఎంఇఓ తెలిపారు. కార్యక్రమంలో



భాగంగా ఆ గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలలో వారి వద్ద ఉన్న మెనూ రిజిస్టర్లు పరిశీలించడం జరిగిందని ఎంపిపి రఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావి సూర్యనారాయణ, సెక్రటరీ పాములపాటి మురళి, గోపాలరావు, గ్రామస్థులు, అంగన్‌వాడీ పిల్లలు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్యాదికారులుగా రత్నమనోహర్, అల్తాఫ్‌లు



*తల్లాడ, (ప్రభాతవార్త), జనవరి 2*

తల్లాడ మండల ప్రాథమిక వైద్యాదికారులుగా డాక్టర్ రత్నమనోహర్, డాక్టర్ ఎండి అల్తాఫ్‌లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు నిన్నటివరకు ఇక్కడ పనిచేసిన వైద్యాదికారులు డాక్టర వి నవ్యకాంత్, సిహెచ్ జ్యోతిలు కల్లూరు, పెనుబలి ఆసుపత్రులకు బదిలీకాగా అర్బన్ హెల్త్ సెంటర్లో పనిచేసే రత్నమనోహర్,ఎన్కూరులో పనిచేసే అల్తాఫ్ తల్లాడకు బదిలీపై వచ్చారు. ఆసుపత్రి ఆవరణలో సిహెచ్ఓ జి బాస్కర్, హెల్త్ సూపర్వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య ఆధ్వర్యంలో సిబ్బంది వైద్యులను సన్మానించారు. వైద్యులు మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందిస్తా మని గతంలో పనిచేసిన వైద్యులకు ఏ విధంగా సహకరించారో తమకు కూడా సహకారం అందించాలని విజ్ఞప్తి చేసారు. రాజకీయంగా చైతన్యవం తమైన తల్లాడ మండలంలో వైద్యుల పని వైద్యులు చేస్తుంటే నాయకు లుగానీ, అధికారులు గానీ ఆసుపత్రివైపు కన్నెత్తి చూడరు.నూతన వైద్యులు ఎండివో,తాహాశీల్దార్‌లను మర్యాదపూర్వ కంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరీ, వసంతకుమారి, సుజాత, కళావతి, రవి, కిష్ట, ఖాద్రి, పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై పోరాడి సంక్షేమ పథకాలు సాధించుకోవాలి: కాసాని

*పెనుబల్లి, జనవరి 2, (ప్రభాతవార్త)*

గొర్రెల, మేకల పెంపకందారులు జీఎంపిఎస్ ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో తీసుకొచ్చిన 2013 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం మండల కేంద్రమైన పెనుబల్లి సప్తపది ఫంక్షన్ హాల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఆవిష్కరణ సభలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కాసాని ఐలయ్య, రాష్ట్ర కమిటి సభ్యులు మా మిళ్ళ వెంకటేశ్వర్లు, జీఎంపిఎస్ జిల్లా కార్యదర్శి టి.లింగయ్య తదితరులు పాల్గొని మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకందారులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వృత్తిదారుల



కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగేందుకు ఐక్యంగా ఈ నూతన సంవత్సరంలో ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వంపై పోరాటం ద్వారానే మరిన్ని సంక్షేమ పథకాలు సాధించుకోగలమన్నారు. యాదవ, కురుమలకు ప్రభుత్వం వెంటనే నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఇందు కోసం జీఎంపిఎస్ ఉద్యమించనున్నట్లు బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట శివశంకర్, తెళ్ళ ఆనందరావు, మామిళ్ళ సత్యనారాయణ, కర్రి కమలాకర్‌రావు, సంఘం నాయకులు గాయం జగదీష్, తోట నాగేశ్వరరావు, లంకాసాగర్ గ్రామ ఉప సర్పంచ్ గుంటూరు రవి, గాయం రాజు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి గ్రేటర్ వాసవి క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

*సత్తుపల్లి, జనవరి 2, (ప్రభాతవార్త):*

సత్తుపల్లి కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంతర్జాతీయ మాజీ అధ్యక్షులు డా.తిరివీధి వేణుగోపాల్ ప్రమాణ స్వీకార కర్తగా జిల్లా గవర్నర్ దోనపాటి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథులుగా ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గంగిశెట్టి జగదీష్ కుమార్, ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ పోలిశెట్టి శివ కుమార్, ఆత్మీయ అతిథులుగా జిల్లా క్యాబినేట్ సెక్రటరీ ద్వారా మల్లిఖార్జునరావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్స్ కొత్తూరు రాజేశ్వరరావులు హాజరైనారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ నూతన అధ్యక్షులుగా పోకూరి



కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా గుడిమెట్ల ప్రసాద్, నూతన కోశాధికారిగా వనమా నరేష్ మరియుకార్యవర్గ సభ్యులతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా డా. తిరువీధి వేణుగోపాల్ మాట్లాడుతూ సమాజంలో వైశ్యుల పాత్ర గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గుండు శ్రీనివాస్, రీజియన్ చైర్ పర్సన్ ఏపూరి పురుషోత్తం, రీజియన్ సెక్రటరీ బోగవల్లి రాంబాబు, జోన్ చైర్ పర్సన్

సోమిశెట్టి శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మొరిశెట్టి సాంబశివరావు, పసుమర్తి వెంకటేశ్వర్‌రావు, దూబగుంట్ల వీర రాగవులు, కిరాణా మర్చంట్ కళ్యాణ మండపం అధ్యక్షులు గుడిమెట్ల గాంధీ, 2016 సంవత్సరం వాసవి జిల్లా కోశాధికారి వందనపు సత్యనారాయణ, సత్తుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వాసుదేవరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నడిపల్లి లక్ష్మీనారాయణ, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహా సభ మాజీ అధ్యక్షులు కొత్తూరు ప్రభాకర్‌రావు, సత్తుపల్లి బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకం రాజు, మాజీ ఎంపీటీసీ గంగిశెట్టి ప్రసాద్, ఎల్ఐసీ మేనేజర్ మిటతటి వెంకట రమణ, 2022 ఉపాధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ, కార్యదర్శి పత్తిపాటి ప్రసాద్, కోశాధికారి పసుమర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు

*తల్లాడ, (ప్రభాతవార్త), జనవరి 2*



కేంద్రం గ్రామాభివృద్ధి కోసం గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన నిధులను సర్పంచ్‌లకు తెలియకుండా నిధులను మళ్లించిన విషయంపై తీవ్ర వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో వారికి మద్దతుగా పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు మాజీ మంత్రి,టిపిసిసి కార్యనిర్వాహక కమిటి సభ్యులు సంభాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు సోమవారం హైదరాబాద్‌లో ఇందిరాపార్కు వదద జరిగే ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులను పోలీసు వారు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ చేసినవారిలోతల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, మండల సోషల మీడియా కోఆర్డినేటర్ జమాల్ పాల్గొన్నారు.

## బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి

*మోతె, జనవరి 02, (ప్రభాతవార్త):*

ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి పాపిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని సిరికొండ జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో టీఎస్‌యుటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. బదిలీలు, ప్రమోషన్లు చాలా కాలంగా లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు నిరుత్సాహానికి గురవుతున్నారన్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి పర్వదినోత్సవ వేడుకలు

*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:* ముక్కోటి ఏకాదశి పర్వదినంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లిలోని వివిధ వైష్ణవ, శైవ దేవాలయాలయాలలో ఘనంగా పర్వదినోత్సవం వేడుకలు జరిగాయి.





దేవాలయాలు భక్తులతో కిక్కిరిసోయాయి. ఆయా దేవాలయాలలో భక్తులు విశేష పూజలు చేసారు. తెల్లవారు జాము నుంచే భక్తులు దేవాలయాలకు చేరుకుని పూజలు నిర్వహించారు. స్ధానిక శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీరాజగోపాలస్వామి దేవాలయం, శ్రీభీమేశ్వం ^స్వామి దేవాలయం, శ్రీఉత్తరేశ్వర స్వామి దేవాలయం, శ్రీభక్తరామ దాసు ధ్యాన మందిరంలలో భక్తులు పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో ఆయా దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, పాలకవర్గ సభ్యులు, అర్చకులు టి.మధుసూదనా చార్యులు, టి.లక్ష్మీనర్సిం హశాస్త్రీ, ముదుంబై



రామానుజాచార్యులు, శివయ్య, శ్రీభక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకుడు సౌమిత్రిరమేష్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## కవి, రచయిత వీరబాబుకు సన్మానం



*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:* విజయవాడలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో ఉత్తమ కవిగా అవార్డు పొందిన అనాసాగరం గ్రామంకు చెందిన కవి, రచయిత చిలకబత్తిన వీరబాబుకు సోమవారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు యలమద్ది లెనిన్, ప్రధాన కార్యదర్శి పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, కోశాధికారి బోనగిరి యుగంధర్, సభ్యులు కొత్తా జనార్ధన్‌రావు, గెల్లా జగన్‌మోహన్‌రావు, మచ్చా రఘుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:* ఈ నెల 8వ తేదీన నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు అమరజీవి నూతక్కి గంగాధరరావు ట్రస్టు తరుపున జరుగనున్న ఉచిత వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు జరుగుతాయని ఆయన చెప్పారు. గత నెల 29వ తేదీన ఖమ్మంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహసభలను విజయవంతం చేసిన వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వర రావు, రాసాల కనకయ్య, బెల్లం లక్ష్మీ, మందడపు మురళీకృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, ఎరదేశి నర్సింహరావు, పెద్దిరాజు నర్సయ్య, బలుసు ప్రమీల, పెరుమాళ్ళు, పుల్లయ్య, కూచిపూడి శ్రీదేవి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలి

*నేరేడుచర్లటౌన్ జనవరి 2 ప్రభాతవార్త*

ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్దంగా ఉండాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి పిలుపునిచా ్చరు. ఆయన సోమవారం నేరేడుచర్లలో బిజెపి మండల అధ ్యక్షుడు పార్దనబోయిన విజయ్‌కుమార్ అధ ్యక్షతన నిర్వహించిన మండల, పట్టణ పోలింగ్ బూత్‌ల అధ్యక్షుల సమావేశంలో మాట్లాడుతూ బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈనెల 7వతేదీన హుజూర్‌నగర్‌లో జరిగే జాతీయ అధ్యక్షులు జెసి.నడ్డా వరు ్చవల్ సమావేశంలో కార్యకర్తలందరు పాల్గొ ్గనాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ బిజెపి ఇంఛార్జ్ వంగవీటి శ్రీనివాసరావు, జిల్లా ఓబిసి మోరా ్చ అధ్యక్షులు అంబళ్ల నరేష్, ఉరిమళ్ల రామూ ్మర్తి, అంబటి లెనిన్, కొణతంనాగిరెడ్డి, పల్లి శ్రీనివాస్, రాజేష్‌రెడ్డి, చింతలచెర్వు సతీష్, తాళ్ల నరేందర్‌రెడ్డి,పర్సనబోయిన సత ్యం, మెట్టు మధుసూదన్‌రెడ్డి, కొప్పుల ఉపేందర్‌రెడ్డి, తాళ్ల పరమేష్‌రెడ్డి, బైరెడ్డి బక్కిరెడ్డి, జొన్నలగడ్డ శ్రీను, పంగ వెంకన ్న పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి



*తిరుమలగిరి సాగర్, , ప్రభాతవార్త:* మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు చిలకమర్రి మురళీధరచార్యులు అధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఉత్తర ద్వారం భగవత్ దర్శనార్ధం విష్ణు పురాణం పాటించారు. అలయ అర్చకులు మాట్లాడుతూ ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయని, సూర్యుడు ఉత్తరాయణా నికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకా దశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారని పేర్కొన్నారు. వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజాము నుంచే భగవద్దర్శనార్ధం వేచి ఉంటారన్నారు. మహా విష్ణువు గరువ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తారనే విశ్వాసం కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందన్నారు. కార్యక్రమంలో చావ్వ బ్రహ్మానందరెడ్డి, శాగం పద్మావతి, ప్రమీల, కర్ణ శ్వేతా, గాలి మంగమ్మ, గుంటోజ్ బ్రహ్మా చారి, వల్లపు ఎల్లయ్య, కళావతి, వెన్న పూసల పుష్ప తదితరులు ఉన్నారు.

## నేరేడుచర్ల వాసవి క్లబ్‌కు ఉత్తమ అవార్డు



*నేరేడుచర్లటౌన్ జనవరి 2 ప్రభాతవార్త*

ఉత్తమ సేవలందించినందుకు నేరేడుచర్ల వాసవిక్లబ్ ఉత్తమ క్లబ్‌గా ఎంపిక కాగా సోమవారం మిరా ్యలగూడలో జరిగిన ఒక కార్యక్రమంలో వాసవిక్లబ్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి, మాజీ గవర్నర్ కోటగిరి రామకృష్ణల చేతుల మీ దుగా అవార్డు అందుకున్నారు. 2022 సంవత్సరంలో నేరేడుచర్ల వాసవిక్లబ్ విశేష సేవా కార్యక్రమాలు నిర్వహించినందున ఈ అవార్డుకు ఎంపికైంది. అవార్డును అందుకున్న వారిలో వాసవిక్లబ్ డిస్ట్రిక్ట్ కా ్యబినెట్ కోశాధికారి రాచ కొండ విజయలక్ష్మి, 2022వ సంవత్సరం వాసవిక్లబ్ అధ ్యక్షుడు మురారిశెట్టి రమేష్, ప్రధాన కార్యదర్శి పాల్వాయి గోపాలకృష్ణ, కోశాధికారి ఉప్పల పుల్లయ్య, వనితాక్లబ్ కార ్యదర్శి గరిణె జ్యోతి, నూతన అధ్యక్షుడు కొత్త లక్ష ్మణ్,ప్ర ధాన కార్యదర్శి గజ్జెల కోటేశ్వరరావు, కోశాధికారి పొలిశెట్టి అశోక్ తదితరులు




## ఘనంగా న్యూఇయర్ వేడుకలు



*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:* 2023 నూతన సంవత్సరంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరం కేక్‌ను స్ధానిక ఎంపిపి వజ్జ రమ్య కట్‌చేసి అందరికి పంచారు. ఈ సందర్బంగా ఎంపిపి వజ్జా రమ్య మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికి శుభం జరగాలని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావు, ఎంపివో శివ, ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు వైద్యులు బాధ్యతలు స్వీకారం



*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:* నేలకొండపలి ్లలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం ఇద్దరు ప్రభుత్వ వైద్యులు భాద్యతలు స్వీకరించారు. స్ధానిక పిహెచ్‌సిలో గత కొంత కాలంగా పలు డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్న విషయం విదితమే. కాగా, జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి ఆధేశాలతో మేరకు డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్, డాక్టర్ సన భాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, స్ధానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మణిదీప్, పిహెచ్‌ఎన్ చావా దుర్గ, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రేస్ నేతల ముందస్తు అరెస్టు



*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:* గ్రామ సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద గల ధర్నా చౌక్‌లో జరుగనున్న మహధర్నాకు సోమవారం నేలకొండపల్లి మండలం నుంచి వెళ్తున్న నలుగురు కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులను నేలకొండపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో కాంగ్రేస్ సేవాదళ్ నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, నాయకులు యడవల్లి నాగరాజు, భూక్య రవి ఉన్నారు.

# పర్ణశాలలో ఉత్తరద్వారం ద్వారా స్వామి వారి దర్శనం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి వారు సోమవారం ఉత్తరద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. వైకుంఠ ఏకాదశి ఉత్సవాన్ని పురస్కరించుకుని దేవాలయ తలుపులు రాత్రి 01.గంటలకు తెరిచారు. సుప్రభాతం, తిరువారాధన, పంచామృతాభిషేకం, మూలవరులకు నూతన పట్టువస్త్రాలంకరణ, ధనుర్మాసాన్ని పురస్కరించుకుని 18వ పాశురాన్ని స్వామి వారికి విన్నవించారు. విశేష ప్రసాద నివేదన కార్యక్రమాన్ని వేదపండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఉత్సవవరులకు తిరుమంజనం, పట్టువస్త్రాలంకరణ చేసి ఉత్తరద్వారంలో స్వామి వారిని గరుఢ వాహనంపై కూర్చోబెట్టి తెల్లవారుజామున 5 గంటలకు భక్తులకు స్వామివారి దర్శనం కోసం ఉత్తరద్వారాన్ని తెరిచారు. ఉత్తరం ద్వారా దర్శనమిస్తున్న స్వామి వారిని పలువురు మండల అధికారులు, దేవాలయ అధికారులు,



రెవెన్యూ అధికారులు, భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆనందపరవంతో స్వామివారి ఉత్తరద్వార దర్శనభాగ్యం కలిగిందని జై శ్రీరాం జైజై శ్రీరాం అనే నినాదాలతో భక్తులు పరవశించి పోయారు. ఉదయం 5 గంటల నుండి 6 గంటల వరకు స్వామి వారు ఉత్తరద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం స్వామివారికి తిరువీధి సేవ నిర్వహించి ప్రధాన ద్వారం గుండా ఆలయంలోనికి తోడ్కొని వెళ్ళారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ కే.చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, సీ.ఐ దోమల రమేష్, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి దంపతులు, ఆలయ ఏఈవో భవాని రామకృష్ణ, సూపరింటెండెంట్ కిషోర్, ఆలయ ఇంచార్జ్ చంటి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-పర్ణశాలలో నమ్మాళ్వారి పరమపదోత్సవాలు**

పర్ణశాల పుణ్యక్షేత్రంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో సోమవారం నుండి 6 రోజుల పాటు నమ్మాళ్వారి పరమపదోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వారి సన్నిధానంలో ఆళ్ళు వారి యొక్క పాసర విన్నపం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఆరు రోజుల పాటు స్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమం, రాత్రి ఏడుగంటల నుండి నిర్వహిస్తున్నట్లు, అనంతరం స్వామి వారి విశేష ప్రసాద నివేదన, తీర్ధప్రసాదాల వినియోగం భక్తులకు అందజేయడం జరుగుతుందని ఆలయ అధికారులు భక్తులకు తెలిపారు.

# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు దిగ్విజయంగా ముగిశాయి

## - కలెక్టర్ అనుదీప్

*కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:*



ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు దిగ్విజయంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఉత్సవాలు విజయవంతంపై సోమవారం కలెక్టర్ ఒక ప్రకటన జారీ చేశారు. ఉత్సవాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రజా ప్రతినిధులను, పాత్రికేయులను, జిల్లా ప్రజలను, అధికారులను అనధికారులకు ఆయన అభినందించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఉత్సవాలు వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు భద్రాచలం విచ్చేశారని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సిబ్బంది భాగస్వామ్యంతో భక్తులు ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తూ పట్టణాన్ని పరిశుభ్రం చేశారని, వారి సేవలను ఆయన కొనియాడారు.

# పర్ణశాల రామయ్యను దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



వైకుంఠ ఏకాదశి సందర్భంగా దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారిని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దంపతులు సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దంపతులు ఆలయం వద్దకు రాగానే ఆలయ సిబ్బంది, ఆలయ మర్యాదలతో కలెక్టర్ దంపతులను దేవాలయంలోని తోడ్కొని వెళ్ళారు. అనంతరం కలెక్టర్ దంపతులు శ్రీసీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పక్కన్నే ఉన్న పంచవటి కుటీరాన్ని వారు సందర్శించారు. పర్ణశాల ప్రాశస్యాన్ని ఆలయ పండితులు కలెక్టర్ దంపతులకు వివరించారు. పర్ణశాల దర్శనానికి వచ్చిన కలెక్టర్ దంపతులకు దుమ్ముగూడెం తహిసిల్దార్ కే.చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో ముత్యాలరావు, సీ.ఐ దోమల రమేష్‌లు శ్రీసీతారామచంద్రస్వామి వారు ఉన్న జ్ఞాపికను అందించారు.

# అహోబిలమఠంలో అంగరంగవైభవంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని అహోబిలమఠం శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో ముక్కోటి ఉత్సవాలు అంబరాన్నంటాయి. దేవదేవుడు శ్రీదేవీ, భూదేవీ సహితంగా దివి నుండి భువికొచ్చినట్లుగా భక్తుల హృదయాలు తన్మయత్వంతో నిండిపోయేలా ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణచైతన్యస్వామి, ఆలయ ప్రాంగణమంతా వేద మంత్రాల సవ్వడితో మారుమ్రోగింది. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు శ్రీనృసింహాసేవావాహిని బృందం ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు. ఎంతో మంది నృసింహాసేవా వాహిని సంస్థ సభ్యులు భక్తులకు తమ తమ సేవలను అందించారు. నడవలేని వృద్ధులకు, చిన్నారులకు సంస్థ సభ్యులే వెళ్ళి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణచైతన్యస్వామి, వేదపండితులు శ్రీనివాసశర్మ, శ్రీధర్‌స్వామి, వర్షిత్‌స్వామి, నృసింహాసేవావాహిని సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# జన సందోహం నడుమ మంత్రి పువ్వాడ

**సాదర స్వాగతం పలికిన మహిళలు**

**విద్యుత్, త్రాగునీరు, పారిశుద్ధ్యం, గుంతల పూడిక, వృద్దుల పెన్షన్లు, డ్రైయిన్‌లు తదితర సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశం**

**2వ రోజు వాడ వాడకు పువ్వాడ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పువ్వాడ**

*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 2, ప్రభాతవార్త :*

స్థానిక సమస్యలు తక్షణ పరిష్కారం అయ్యే విధంగా రూపొందించిన కార్యక్రమం వాడ వాడకు పువ్వాడ కార్యక్రమం 2వ రోజు రవాణా



శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఖమ్మం నగరం 38వ డివిజన్ ఖిల్లాలో మంత్రి పువ్వాడ నేరుగా ఇంటింటికి వెళ్ళి ప్రజలకు నేరుగా కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లో గల పూర్వబావి, రోడ్డుపై ఉన్న ట్రాన్స్‌పార్మర్‌లు, అసంపూర్తిగా ఉన్న సైడ్ కాల్వలు, ఆసరా పెన్షన్‌లు, స్మశాన వాటిక తదితర అంశాలపై స్థానిక ప్రజలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా పనులను తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభిని ఆదేశించారు. అర్హులైన ఉండి చిన్న చిన్న సమస్యలు, ఆసరా పెన్షన్ పొందలేని వారికి తగు సూచనలు చేసి వారికి పెన్షన్ వచ్చేలా చేయాలని మంత్రి ఆదేశించారు. డివిజన్ మధ్యలో ఉన్న పాతబవి దుర్గంధం వెదజల్లుతూ ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా ఉందని ప్రజల విజ్ఞప్తి మేరకు సమస్య పరిష్కార దిశగా ప్రత్యామ్నాయ పనులు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల ఆధునీకరణకు తన సీడీపీ నిధుల నుండి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల తరగతి భవనంకు రంగులు వేయించి వాల్ ప్రాజెక్టు కింద చిత్రాలను వేయించాలని అధికారులకు సూచించారు. వాడ వాడ పువ్వాడ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ రూ. 20కోట్లు మంజూరు చేశారని ఆయా నిధుల నుండి డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలకు ఖర్చు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయా....? లేదా అని స్వయంగా పర్యవేక్షించే అవకాశం కలిగిందన్నారు. మంత్రి వెంట మున్సిపల్, విద్యుత్, పబ్లిక్ హెల్త్, పోలీస్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరంలో మరిన్ని కొత్త రికార్డులు నమోదు చేయాలి

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

**-మణుగూరు ఏరియాలో ఆనందోత్సాహాలతో న్యూ ఇయర్ వేడుకలు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 2:*

కొత్త సంవత్సరంలో మరిన్ని కొత్త రికార్డులు నమోదు చేయాలని, మణుగూరు ఏరియాను అగ్రభాగాన నిలపాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొని జీఎం జి.వెంకటేశ్వరరెడ్డితో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు



తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి, రవాణ జరిపి ఏరియాకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చినందుకు అందర్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. అదే ఒరవడితో కొత్త సంవత్సరంలో మరి కొన్ని సరికొత్త రికార్డులు సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రానికి తలమానికమైన సింగరేణి సంస్థ పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఎళ్లవేళల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధులు మంజూరు చేసి తద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం డి.వెంకటేశ్వర్లు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్, నర్సిరెడ్డి, శ్రీనివాసమూర్తి, అనురాధ, అబ్దుల్ షబ్బీరుద్దిన్, బాబుల్ రాజ్, సింగు శ్రీనివాస్, వి.రమేశ్వర్‌రావు, రాంబాబు, వీరభద్రయ్య, అబ్దుల్ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.